# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 25, జూన్ 2025 | 16 పేజీలు




2వ పేజీలో...

వన మహోత్సవంలో పెద్ద ఎత్తున

## మొక్కలు నాటాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, జూన్ 24, ప్రభాతవార్త : వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా

---

సీతారామాలిఫ్ట్‌పై ఎస్‌టి కమిషన్ కన్నెర్ర

- పరిహారం ఎందుకివ్వలేదో చెప్పాలని హుకుం
- 30రోజుల్లో జవాబివ్వాలని కలెక్టర్‌కి ఆదేశం
- రూ.6కోట్లకు పైగా బకాయిలు
- ఐదేళ్ళుగా అవస్థలు పడుతున్న బాధితులు
- పిల్ల కాలువలకు భూములివ్వమని గిరిజనుల తీర్మానం

పేద రైతు వెన్నువెరిచిన..

## భూసేకరణ


అశ్వారావుపేట/ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్న సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ ప్రక్రియ పదిమందిలో నవ్వులపాలవుతున్నది. అశ్వారావుపేట..దమ్మపేట మండలాల్లో కాలువల నిర్మాణానికని 2019 లో మొదలైన



National Commission for Scheduled Tribes

NOTICE



16 లో..




## వన మహోత్సవంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, టీబీ ముక్త్ భారత్, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లతో ..సీ.ఎస్., అటవీ పర్యావరణ శాఖ మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ.. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై సమీక్షించాలని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నియంత్రించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జూన్ 21 నాటికి రెవెన్యూ సదస్సులను పూర్తి చేసుకున్నామని, ఖమ్మం జిల్లాలో 73 వేల 463 దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. గత 3 సంవత్సరాల పాటు సీజనల్ వ్యాధులు వచ్చిన ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా ఖమ్మం జిల్లాలో అమలు అవుతుందని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా మొబైల్ టీం పెంచి త్వరితగతిన అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. వైద్య కళాశాలకు సంబంధించి మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టి ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు... వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటే ప్రతి మొక్క జియో టాగింగ్ చేసి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రఘునాథ పాలెం, తిరుమలాయపాలెం మండలాలలో 15 ఎకరాల ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ క్రింద మియావాకి విధానంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లో అవసరమైన మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని, మధ్యలో వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని, అర్బన్ పార్క్ లాగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించిన రిపోర్ట్ పకడ్బందిగా అందించాలని అన్నారు. వైరల్ ఫీవర్ ఉన్న ప్రతి ఒక్కరికీ తప్పని సరిగా డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయో ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి కూడా పక్కా సమాచారం అందేలా ఆదేశాలు జారీ చేయాలని, డ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డీపీఓ ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఈ.డి. హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు నరసింహా రావు, రాజేందర్ గౌడ్, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఇన్‌ఫార్మర్‌లుగా వ్యవహరిస్తే శిక్ష తప్పదు

### -సీపీఐ(మావోయిస్టు) గంగలూరు ఏరియా కమిటీ పేరిట లేఖ విడుదల

చర్ల, ప్రభాతవార్త :

పోలీసు ఇన్‌ఫార్మర్‌లుగా మారి పీఎల్‌జీఏపై దాడి చేయాలని కుట్ర పన్నితే శిక్ష తప్పదని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) గంగలూరు ఏరియా కమిటీ పేరిట మంగళవారం లేఖ విడుదల చేశారు. ఈ లేఖ ఈ విధంగా పేర్కొని ఉంది. బీజాపూర్ జిల్లా పెద్ద కోర్మా గ్రామంలో గద్దర్ దినేష్ కుటుంబాన్ని పోలీసులు ఇన్‌ఫార్మర్‌లుగా తయారు చేశారని ఆరోపించారు. బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్, గద్దర్ మోడియం దినేష్ నాయకత్వంలో కొంతమంది విద్యార్థులను, పిల్లలను రహస్య సైనికులుగా ఏర్పాటు చేసి సమాచారం


కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)
గంగలూరు ఏరియా కమిటీ
ప్రెస్ రిలీజ్

Translated with Google Lens

ఇవ్వడానికి డబ్బులను ఎరగా వేసి సిద్ధం చేశారని పేర్కొన్నారు. అనేక సార్లు వారిని మావోయిస్టు పార్టీ తరుపున హెచ్చరించడం జరిగిందని, అయినా కానీ వారు పద్ధతి మార్చుకోకపోవడంతో మోడియం జంగు, మోడియం పోసాల్, మాది అనిల్‌లను శిక్ష పడిందని తెలిపారు. ఈ హత్యలకు ఎస్పీ జితేంద్రయాదవ్, గద్దర్ దినేష్, మనీష్, సంతోష్‌లు బాధ్యులు అని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారికి కూడా ఇదే శిక్ష పడుతుందని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు. మావోయిస్టు సైనిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలు పాల్పడవద్దని, మీ స్వంత జీవితాన్ని గడపడం గురించి ఆలోచించాలని, వారి హక్కులను లాక్కుంటున్న వారు, దేశ సంపదను భూస్వామ్యానికి, బ్రోకర్లకు, అవినీతి రాజ పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాదానికి అప్పగిస్తున్న వారికి, హిందూత్వ ఫాసిస్ట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్‌ను ప్రజాయుద్ధం ద్వారానే ఓడిస్తామని లిఖించారు.

## రైతు పక్షపాతి దిలీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*రాయపర్తి ప్రభాతవార్త జూన్ 24*

రాయపర్తి బస్టాండ్ ప్రాంగణంలో ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసినారు, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఆదేశాలతో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు, రైతు కూలీలు, పార్టీ కార్యకర్తలు, పాల్గొని పాలాభిషేకం చేసినారు. ఇట్టి కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులు అభివృద్ధి చెందుతున్నారని సకాలంలో రైతుబంధు పది రోజులలో వేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలియజేశారు, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు, రాజు యువ వికాసం, రేషన్ కార్డుల మంజూరు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీదే అని గట్టిగా నొక్కి చెప్పారు. రేవంత్ రెడ్డి 2033 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగుతారు, ఎందుకంటే మళ్లీ వచ్చే ఐదు సంవత్సరాలు మా రైతు ప్రభుత్వమే, ప్రజారంజక పాలన చేస్తుందని అని తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకట్ట



రవీందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ కృష్ణమాచార్యులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వెంకన్న, ఉస్మాన్, రాయపర్తి స్థానిక, నాయకులు మహిళా నాయకురాలు వనజారాణి, కార్యకర్తలు, రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చా రమేష్, ప్రధాన కార్యదర్శి, సోదెపు శ్రీనివాస్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు చేగుండ సాయి, సోషల్ మీడియా రాయపర్తి టౌన్ ఉబ్బని నవీన్, గుగులోతు నరేందర్, మచ్చ సంతోష్, ఉబ్బరి అశోక్, అయితే సాంబయ్య, గ్యార బిక్షపతి గుగులోతు యాకూబ్, ముద్రబోయిన వెంకన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ ధర్మసాగర్ లో సత్యనారాయణ రాజు స్మారకోపన్యాసం

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 24 :*

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్లో దివంగత ఉపాధ్యాయులు సత్య నారాయణ రాజు స్మారకార్థం "మోటివేషనల్ టాక్‌ని ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు, ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో కీలక ఉపన్యాసం చేసిన ఆదిత్య యాదవ్ మాట్లాడుతూ , ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు వారి ఎదుగుదలకు ఎన్నో అవకాశాలు వస్తున్నాయి. వాటిని అందిపుచ్చుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలి. కృత్రిమ మేధా అనేది సాంకేతిక రంగంలో ఒక విప్లవం. ఇది ప్రయోగాత్మక స్థాయి దాటి మానవ నిత్య జీవిత సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతున్నది. విద్య ద్వారానే మంచి జీవనశైలి, విద్యార్థుల ప్రగతి సాధ్యం. చదువుతోపాటు ఆటలు, సాహితీ ,సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచు కున్నట్లయితే చురుకుగా ఉంటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉపయోగార్థంగా సోషల్ అండ్ స్టూడెంట్ యాక్టివిస్ట్ ఆదిత్య యాదవ్ బృందంచే షటిల్ రాకెట్స్, కాక్స్, నెట్స్ లాంటి క్రీడా సామాగ్రిని పాఠశాలకు వితరణ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలోసత్యనారాయణ రాజు కుమారుడు రాము, లలిత్ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఎన్ ఎస్ పి సీ 2025 పోస్టర్ ఆవిష్కరణ

*ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ జూన్ 24*

:జూలై 1 నుంచి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభంహనుమకొండ జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (విశిష్ట) 2025 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. వాతావరణ మార్పుల పర్యవసానాల నుండి రక్షణకు విద్యార్థులలో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరువేసే అలవాట్లను విద్యార్థులలో అలవరచాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ గ్రీన్ కోర్ తయారుచేసిన పోస్టర్ ని విడుదల చేసి, మాట్లాడుతూ జిల్లా లోని అన్ని విద్యా సంస్థలు ఈ పోటీలో పాల్గొన వలసిందిగా పిలుపునిచ్చారు."హరిత – జీవన శైలి " అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా ఎన్ ఎస్ పీసీ పోటీని పర్యావరణ సంరక్షణ గతివిధి నిర్వహిస్తోంది..పోటీ ఐదు విభాగాల్లో నిర్వహించ బడుతుంది: 1వ తరగతి నుండి 5వరకు, 6వ తరగతి నుండి 8వరకు, 9వ తరగతి నుండి 12 వరకు, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు మరియు సామాన్య ప్రజలు కూడా పాల్గొనవచ్చు. పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి సిసర్టిఫికెట్ లభిస్తుంది. అన్ని విద్యా సంస్థల ప్రధానులూ, ఉపాధ్యాయులూ విద్యార్థులను ప్రోత్సహించాలి.విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుంది

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

*హసన్ పర్తి, జూన్ 24, ప్రభాతవార్త.*

తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు వ్యవసాయ భరోసా కింద రైతులకు జమ చేసినందుకు కృతజ్ఞతలు గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్థానిక ఎమ్మెల్యే నాగరాజు ఫోటోలకు 66 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో పాల అభిషేకం నిర్వహించి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్‌ఐసి వెంకన్న జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి ఎర్రగట్టుగుట్ట మాజీ చైర్మన్ లు జన్ను రవీందర్ ఆరెల్లి వెంకటస్వామి బస్సుకి శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు వీర సుధాకర్ డివిజన్ యూత్ అధ్యక్షులు తాళ్ల మధు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొరై కిరణ్ కాంగ్రెస్ నాయకులు పెద్దమ్మ నరసింహ రాములు జన్ను రమేష్ జున్ను బంతి వల్లల గంగాధర్ ఎన్. టి. ఆర్. మొగిలి మేకల రవీందర్ పెద్దమ్మ సురేష్ పల్లపు అనూష కిరణ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రగట్టుగుట్ట జంక్షన్‌లో రైతుల సంబరాలు

*హసన్ పర్తి, జూన్ 24, ప్రభాతవార్త.*

తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు వ్యవసాయ భరోసా కింద రైతులకు జమ చేసినందుకు కృతజ్ఞతలు గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్థానిక ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలకు హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాల అభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజ్యాన్ని స్థాపించుటకు అడుగడుగున రైతులకు అండగా ఉంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపాడు అనంతరం పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, పెంబర్తి గ్రామ మాజీ సర్పంచ్ పూల కుమారస్వామి, మడిపల్లి విజయ్ కుమార్, తోకల లక్ష్మారెడ్డి, రాజీవ్ గాంధీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రోటరీ నగర్ వైన్స్ దుకాణ వద్ద మందుబాబులు వీరంగం..

- ఇంటికెళ్లి కత్తి తెచ్చి మరో వ్యక్తిపై కత్తితో దాడి..
- తీవ్రంగా గాయపడిన లక్ష్మీ నగరవాసి మనీష్
- ఇరు వర్గాలను చెదరగొట్టిన పోలీసులు
- ఘటనపైహావేలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు




క్రైమ్ ఖమ్మం జూన్ 24 ప్రభాతవార్త :

మద్యం మత్తు ఇరు వర్గాల మధ్య ఒకరిపై ఒకరు బాహి బాహితో వీరంగం సృష్టించారు, అడ్డు వచ్చిన వ్యక్తిని గాయపరిచాడు, సంఘటన జరిగిన స్థలం నుండి ఇంటికి వెళ్లి ఇంటి నుండి కత్తి తీసుకుని వచ్చి మరో వ్యక్తిని కత్తితో పొడిచిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది, పోలీసులు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి, ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోటరీ నగర్ పాలకేన్ద్ర ఎదురుగా ఓ వైన్స్ దుకాణం కలదు, ఈ దుకాణం ఎదుట మందుబాబులు ఘర్షణ పడ్డారు, మద్యం తాగి ఉన్న ఓ వ్యక్తి మరో మందు బాబుపై స్వల్ప వివాదం చిలికి చిలికి కత్తిపోట్లకు దారితీసింది, ఇదే పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన మనీష్ అనే యువకుడు రోటరీ నగర వద్ద ఉన్న వైన్ దుకాణంవద్దకు వెళ్లి మద్యం సేవిస్తూ ఘర్షణ పడ్డాడు, ఆ సమయంలో అతను వ్యవహరించిన తీరును అక్కడ ఉన్న వారు ప్రశ్నించడంతో ఘర్షణ కు దిగాడు, ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న హవేలీ పోలీస్ స్టేషన్ సమీపంలోని టేకులపల్లి లక్ష్మీ నగర్ ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు తాపీ మేస్త్రి మద్యం వీరంగం శృతి ముంచడంతో మల్లేష్ అనే వ్యక్తి మీద కూడా దాడికి పాల్పడ్డాడు, ఆ సమయంలో ఉధృత పరిస్థితుల వాతావరణం నెలకొంది, ఆగ్రహం చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి సమీపంలోని తన ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి మనిషి పై దాడి చేశాడు, ఈ ఘటనలో మహేష్ మెడ పైన గాయాలయ్యాయి, దాడి అనంతరం వెంకటేశ్వర్లు పోలీస్ స్టేషన్లో లొంగి పోయినట్లు సమాచారం, సంఘటన ప్రాంతానికి పోలీసులు చేరుకొని జరిగిన ఘటన తీరుపై విచారణ అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ముఖం సాటేసిన రూతుపవనాలు...

- ఆందోళనలో అన్నదాతలు...
- పత్తి మొక్కలు మొలకెత్తఅందుకు సింక్లేర్లతో నీటిని పెడుతున్న అన్నదాతలు...
- వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు





చంద్రుగొండ ప్రభాతవార్త :

జూన్ నెల.. పూర్తికావస్తున్న వర్షాలు పడకపోవడంతో అన్నదాత ముఖం లో ఆనందం పొయి ఆందోళన మొదలైంది గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మే నెలలో వర్షాలు పడడంతో ఈ ఏడాది రూతు పవనాలు ముందుగానే వచ్చాయని వార్తలు రావడం జూన్ నెలలో వర్షాల కోసం ఎదురుచూస్తూ అన్నదాతలు జూన్ మొదటి వారంలోని మండలంలో కొందరు రైతులు పత్తి విత్తనాలు వేయగా జూన్ 9 న రాత్రి ఒక్క వర్షం తప్ప ఇప్పటివరకు వర్షాలు లేక రుతుపవనాలు ముఖం చాటేయడంతో వర్షం కంటే ముందు వేసిన విత్తనాలు కొన్నిచోట్ల మొలవుగా మరికొన్నిచోట్ల సరిగా మొలక పోవడంతో పది రోజులు దాటిపోతున్న వర్షాలు రాక పోవడం. మరో ప్రక్క మొలసిన మొక్కలకు రైతులు పై పాట్లు చేయడం వర్షం తర్వాత వేసిన పత్తి విత్తనాలు వర్షాల్లేక సరిగా మొలవక పోవడంతో మొక్కల ను ఎట్లాగైనా మొలిపించి బ్రతికించే అందుకు కొందరు రైతులు బోర్లు అవకాశం ఉన్న వారు సింక్లేర్ల సహాయంతో నీటిని పెడుతున్నారు అదేవిధంగా మరికొందరు బోదే పత్తి పెట్టేందుకు సిద్ధంగా బోదే కాలవల లో నీరు పెడుతున్నారు . అందులోనే భాగంగానే చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామానికి చెందిన కొండారపు వెంకటేశ్వరరావు అనే యువరైతు గత పది రోజుల క్రితం వర్షాలు కురుస్తాయి అని ఆశతో 12 ఎకరాలలో పత్తి విత్తనాలు వేయగా వర్షాలు సరిగా పడకపోవడంతో సగం విత్తనాలు మలవగా మరో సగం విత్తనాలు మొలపించేందుకు గత మూడు రోజుల నుండి రాత్రి పగలు నిద్ర ఆగారాలు మరిచి 10 ఎకరాలకు పైగా స్ప్రిన్క్లర్ల సహాయంతో నీటిని పెట్టడంతో విత్తనాలు మొలిచాయని తెలిపారు. వర్షం వస్తుందని చూస్తూ నీరు పెట్టకపోతే ఆదిలోనే లక్షల్లో నష్టం వచ్చేది అంటూ తెలిపారు నీటి అవకాశము లేని పత్తి చేను సంగతి అంతే సంగతి అంటూ తెలుపుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రైతులు మిర్చినీ తగ్గించి పత్తి ఎక్కువ శాతం వేసేందుకు సిద్ధంగా ఉంటే రుతుపవనాలు ముఖం చాటియడంతో అన్నదాతలు అందరూ ఆందోళనలో పడ్డారు ఇప్పటికే రైతులందరూ విత్తనాలు భూమిలో వేసి వర్షం కోసం ఎదురుచూస్తున్నా నారు, మరి కొన్ని రోజులు వర్షాలు రాకపోతే ఒక్కో రైతు ఆదిలోని లక్షల రూపాయలు నష్టం వస్తుంది అన్నదాతలను ప్రభుత్వము ఆదుకోకపోతే ఆత్మహత్యలు తప్పు అంటూ తెలిపారు.

# మత్తు పదార్ధాల వ్యతిరేకావగాహన పోటీల్లో విజయ విద్యార్థుల విజయం

కొణిజర్ల జూన్ 24 ప్రభాతవార్త:

మండల పరిధిలో స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జిల్లా స్థాయి మత్తు పదార్థ వ్యతిరేకతపై షార్ట్ ఫిలిం, వ్యాసరచన పోటీలు నిర్వహించగా ఇట్టి పోటీల్లో విజయం సాధించిన విజయ కళాశాల విద్యార్థులను కళాశాలల చైర్మన్, అధ్యాపక బృందం అభినందించి,అభినందన సభ మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ఖమ్మం నార్కోటిక్ విభాగం నుండి డిఎస్పి సిహెచ్ శ్రీధర్, సీఐ విజయ్ రామ్ కుమార్ హాజరవ్వటం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం మానవ జీవితాలను ఎంతలా ప్రభావితం చేస్తుందో విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం సీఐ విజయ్ రామ్ కుమార్ మాట్లాడుతూ మానవ సమాజాన్ని మత్తు, వ్యాసనాల నుండి విముక్తి చేయడానికి మనందరం కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.జిల్లా స్థాయిలో యాంటీ డ్రగ్ విభాగం నిర్వహించిన మత్తు పదార్థ వ్యతిరేక అవగాహనాంశంపై నిర్వహించిన షార్ట్ ఫిలిం, వ్యాసరచన పోటీలో విజయం సాధించిన విజయ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సంతోష్, తేజస్ గ్రూప్ కు,నేహా, నాల్గవ సంవత్సరం విద్యార్థిని గాయత్రి లకు ప్రశంసా పత్రాలతో పాటు బంగారు పతకాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను విజయ కళాశాల చైర్మన్ పి.ఉషా కిరణ్ కుమార్,వైస్ చైర్ పర్సన్ పి.విజయలక్ష్మి లు అభినందించడం జరిగింది. జూన్ 26న జరగబోయే అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన సదస్సులో తెలంగాణ 31 జిల్లాల నుంచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతికి ఎంపిక చేస్తారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిన్నయ్య విద్యార్థులతో మత్తు పదార్థాలను కాదనండి జీవితం కోసం అవును అని చెప్పండి అని ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి చిన్నయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయేషా తరణం, కళాశాల డీన్ డాక్టర్ డి. శ్రీనివాస్, అడ్మిన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ ఫరీద్ బాబా, పలువురు విభాగాధిపతులు పాల్గొనడం జరిగింది.



# నేరాలు-దారుణాలు



## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



ఇల్లందు టౌన్, జూన్ 24, ప్రభాతవార్త:

పట్టణంలోని 24 ఏరియాకు చెందిన మిట్టపల్లి సతీష్ (33) మంగళవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతనికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెక్కు బౌన్స్ కేసు కొట్టివేత

భద్రాచలం క్రైం, ప్రభాతవార్త :

2016లో శ్రీరామ్ చిట్స్ అండ్ ఫైనాన్స్ భద్రాచలం బ్రాంచ్ డేగల భాస్కరరావు అనే వ్యక్తిపై వేసిన చెక్కు బౌన్స్ కేసును భద్రాచలం జ్యూడిషల్ మేజిస్ట్రేట్ శివ నాయక్ మంగళవారం కేసును కొట్టివేశారు. వివరాల్లోకి వెళితే 2016లో ఎటపాక మండలం ంతలగూడెంకు సంబంధింన డేగల భాస్కరరావు అనే వ్యక్తి శ్రీరామ్ చిట్స్ అండ్ ఫైనాన్స్ భద్రాచలం బ్రాంచ్ నుండి రూ.2 లక్షల లోన్ తీసుకుని సకాలంలో లోను కట్టలేదని, లోను విషయంగా రూ.5,19,292ల విలువ గల చెక్కుని బ్రాంచ్ వారికి ఇచ్చారని, ఆ చెక్కు బౌన్స్ అయినందున శ్రీరామ్ చిట్స్ అండ్ ఫైనాన్స్ భద్రాచలం బ్రాంచ్ వారు 2016 వ సంవత్సరంలో సీ.సీ345 /2016 చెక్కు బౌన్స్ కేసు ఫైల్ చేశారు. అయితే సాక్షదారాలను పరిశీలించిన కోర్టు వారు శ్రీరామ్ చిట్స్ అండ్ ఫైనాన్స్ భద్రాచలం బ్రాంచ్ ఫైల్ చేసిన చెక్కు చట్ట విరుద్ధమైన పద్ధతిలో బౌన్స్ చేయడం జరిగిందని భావించి శ్రీరామ్ చిట్స్ అండ్ ఫైనాన్స్ వేసిన చెక్కు బౌన్స్ కేసుని కొట్టివేశారు. చెక్కు బౌన్స్ కేసు నుండి డేగల భాస్కరరావుని నిర్దోషిగా ప్రకటించారు. ఇట్టి కేసులో న్యాయవాదులుగా కే.విద్యాసాగర్, సిహెచ్.ఎన్.అంబేద్కర్లు వాదించారు.

## విద్యుత్ షాక్ తో రెండు గేదెల మృతి

- రెండు లక్షల నష్టం

కారేపల్లి జూన్ 24 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కారేపల్లి గ్రామ సమీపంలో విశ్వనాథపల్లి రెవెన్యూ పరిధిలో విద్యుత్ తీగలు పడటంతో షాక్కు గురై రెండు లక్షల రూపాయలు విలువ చేసే గేదెల మృతి చెందాయి.కారేపల్లి గ్రామానికి చెందిన రైతు ఇమ్మడి సీతారాములు. తన పాడి గేదెలను మేతకు విడిచిపెట్టగా విశ్వనాథపల్లి గ్రామ రెవెన్యూ పరిధి లో వ్యవసాయ భూములో విద్యుత్ తీగలు కిందపడి ఉండడంతో. గేదెలకు తాకడంతో రెండు పాడి గేదెలు అక్కడికక్కడే కరెంట్ షాక్ తో మృతి చెందాయి. కుటుంబానికి జీవనాధారమైన పాడి గేదెలు చనిపోవడంతో రైతు మనోవేదనకు గురైనాడు. సుమారు రెండు లక్షల రూపాయల పాడి గేదెలను విద్యుత్ శాఖ అజాగ్రత్త తో కోల్పోవడం దురదృష్టకరమని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతుకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన టూటౌన్ సీఐ

కొత్తగూడెం క్రైం, జూన్ 24 - ప్రభాతవార్త:

కొత్తగూడెం టూటౌన్ పరిధిలోని రౌడీ షీటర్లకు సీఐ ప్రతాప్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ముఖ్యంగా రామవరం రుద్రంపూర్ గౌతంపూర్ ప్రాంతాలలో సింగరేణి సింగరేణి సంస్థ తో అనుబంధం కలిగినటువంటి ప్రాంతము ఈ ప్రాంతము అనేక సంవత్సరాలుగా రౌడీషీటర్లకు దొంగలకు అధికంగా ఉన్నారు ఉన్నది.... ఈరోజు రౌడీలు రౌడీషీటర్లందరినీ పోలీస్ స్టేషన్లు పిలిపించి అనవసరమైనటువంటి కొట్లాటలలో భూతగాధల విషయాలలో గాని రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైనటువంటి చర్యలు ఉంటాయని హెచ్చరిక

# కేంద్ర ప్రభుత్వ పథకానికి సద్వినియోగం చేసుకోవాలి

**-సికిల్‌సెల్ అనిమీయా వ్యాధి ఉన్న వారు ఆయుష్మాన్‌భవ కార్డును పొందాలి**

**-కార్డు పొందిన వారికి రూ.5లక్షల ఇన్సూరెన్స్, పూర్తి వైద్యఖర్చులు**

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ పీవో బీ.రాహుల్**





దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దట్టమైన అటవీ ప్రాంతాలలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ పీవో బీ.రాహుల్ అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని నర్సాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఐటీడీఏ ద్వారా జరుగుతున్న ధర్తీ ఆభాజ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన సదస్సులో ఆయన పాల్గొని గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై గిరిజనులకు వివరించారు.ఈ సందర్భంగ మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలు మరియు గిరిజన రైతులు విద్యా ర్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరూ సద్వినియో గం చేసుకోవాలని అలాగే మారు మూల ప్రాం తాలలో నివసించే గిరిజనులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు పొందడానికి తప్పనిసరిగా వ్యక్తిగత గుర్తింపు కార్డులు అవసరమని, అందుకు ధర్తీ ఆభాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన కార్యక్రమంలో వివిధ రకాల గుర్తింపు కార్డులు అందించడానికి అన్ని శాఖల అధికారులు మీ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నందున గిరిజన కుటుంబంలోని ప్రతి ఒక్క సభ్యుడు తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు పొందాలని అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజనుల సౌకర్యార్థం అధికారులు మీ గ్రామమునకే వచ్చి మీకు కావాల్సిన ప్రతి గుర్తింపు కార్డు ముఖ్యంగా ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఆయుష్మాన్ భారత్ కార్డు, పీఎం జన్మన్, కేవైసీ కార్డు, రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్లు, మీ గ్రామస్తుల సమక్షంలోని గ్రామసభలు నిర్వహించి అందజేస్తారని తెలిపారు. గిరిజన గ్రామాలలోని గిరిజనులకు చిన్నపిల్లల నుండి మొదలుకొని పెద్దవారి వరకు సికిల్ సెల్ అనీమియా అనే వ్యాధి ప్రబలుతుందని, ఆహార నియమాలు సరిగా పాటించకపోవడం వలన ఇటువంటి వ్యాధులు ప్రాణాంతకంగా మారుతున్నాయని, ఈ వ్యాధులను పైసా ఖర్చు లేకుండా ఆయుష్మాన్ భవ కార్డు తీసుకున్న వారికి 5 లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ ద్వారా పూర్తి వైద్య చికిత్సలు చేయించుకోవచ్చని అన్నారు. ఈ గ్రామ సభలలో అందించే ప్రతి కార్డు గిరిజనుల కుటుంబాల అవసరాల నిమిత్తం ప్రతిదీ పనికి వచ్చే కార్డులని అందుకు గిరిజనులందరూ తప్పనిసరిగా కార్డులు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం సదస్సులో పాల్గొన్న గిరిజనులకు ఆధార్ కార్డులు, కులం సర్టిఫికెట్లు, ఇన్కమ్ సర్టిఫికెట్లు, బ్యాంకు అకౌంట్లు మరియు ఇతర కార్డులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ సమ్మయ్యా, ఆర్ఐ వెంకటేశ్వర్లు, డాక్టర్ సూరిబాబు, అగ్రికల్చర్ ఏవో నవీన్ కుమార్,ఐకెపి ఏపీఎంలు హేమంత్ ని, సుకన్య మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ లో మరో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

**-బస్టాంట్‌లో మౌళిక వసతుల కల్పనలో ఎస్ఎం అల్లం నాగేశ్వరరావు కృషి అభినందనీయం**

**-ఆర్టీసీ డీఎం తిరుపతి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ప్రయాణికుల మంచినీటి కొరకు ఆర్టీసీ యాజమాన్యం వారు కూలర్ ఏర్పాటు చేయగా దానికి ఆర్ ఓ ప్లాంట్ కొరకు భద్రాచలం బస్ స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు చొరవ చూపి ముత్తంగి బుచ్చి రామయ్య యతిరాజుల



చారిటబుల్ ట్రస్ట్ రాజమండ్రి వారిని సంప్రదించారు. అట్టి ప్లాంట్ కు ఆర్వో ఫిల్టర్స్ ఏర్పాటు చేయమని కోరగా వారు ముందుకు వచ్చి మంగళవారం రూ.45 వేల విలువ గల ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌కు సహకరించిన ముత్తంగి బుచ్చి రామయ్య యతిరాజుల చారిటబుల్ ట్రస్ట్ వారికి డిపో మేనేజర్ తిరుపతి, అసిస్టెంట్ మేనేజర్ గౌతమి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో అల్లం నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారిని సంప్రదించి రూ.1.25లక్షలతో ఆర్వో ప్లాంట్ కూలర్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భద్రాచలం బస్టాండ్ లో తరచూ దొంగతనాలు జరుగుతుండటంతో కొత్తగూడెం వస్త్ర షాపు వారిని సంప్రదించి సీసీ కెమెరాలను సైతం అల్లం నాగేశ్వరావు ఏర్పాటు చేశారు. మరి ఒక దాతతో బస్టాండ్‌లోని అన్ని ప్లాట్ ఫామ్‌లకుమైకు ద్వారా బస్సు వివరములు వినపడుటకు సౌండ్ బాక్సు ఏర్పాటు చేయించారు. బస్సు స్టాండ్ ఆవరణ చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో పశువులు మనుషులు మలవిసర్జన చేసి అపరిశుభ్రంగా ఉంచుతుండగా ఆవరణ చుట్టు దాతల ద్వారా కంచ వేయించి పూల మొక్కలను నాటించారు. ఇటీవల కాలంలో బస్టాండ్ లో 28 గ్రాముల బంగారం బ్యాగులో పెట్టి పోగొట్టకున్న ప్రయాణికురాలికి సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా ఆ దొంగను పట్టుకొని ఆ 28గ్రాముల బంగారం ప్రయాణికులు అప్ప జెప్పారు.




అంతేకాక ఒక ప్రయాణికుడు రూ.10వేలు ఉన్న బ్యాగుని బస్టాండ్లో మర్చిపోతే అతని ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ ద్వారా ఆ పదివేల రూపాయలను అప్పజెప్పారు. ఇంకా ఎంతో మంది ప్రయాణికులు సెల్ఫోన్లు పోగొట్టుకుంటే వారి ఫోన్ లో ఉన్న నంబర్లకు ఫోన్ చేసి ఆ ఫోన్ ఫోన్ ఎవరిదో తెలుసుకొని ఆ ఫోన్లో అప్పజెప్పారు. ఇందుకు గాను ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి అల్లం నాగేశ్వరరావు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అభినందించారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-ఎస్సై నాగ బిక్షం,సిడిపిఓ రేవతి**



బూర్గంపహాడ్ ,జూన్ 25, ప్రభాత వార్త: నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత చదువులు చదివి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఎస్ఐ నాగ బిక్షం, సిడిపిఓ రేవతి లు అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో కోఆర్డినేటర్ రవి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కు ఎవరైనా చాక్లెట్ రూపంలో నైనా ఇంకా ఏదైనా పదార్థాన్ని అపరిచిత వ్యక్తులు అందించినప్పుడు వాటిని తీసుకోవద్దని సూచించారు తక్షణమే మీ ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అలాగే చెడు వ్యసనాలకు మీ తోటి మిత్రులు ఎవరైనా లోనైనా వారిని గుర్తించి మీ ఉపాధ్యాయులచే వారి తల్లిదండ్రులచే కౌన్సిలింగ్ ఇప్పించి మీతో పాటు మంచిగా చదివే విధంగా చూడాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకోవాలని తద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించవచ్చు అని అన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు.మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు.ఈ డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు.మండలంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులు వారికి సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా శక్తి కోఆర్డినేటర్ రూప, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## నవోదయలో సీటు సాధించిన బ్రిలియంట్ విద్యార్థి



సారపాక, జూన్ 25, ప్రభాతవార్త: జవహర్ నవోదయ వారు ప్రకటించిన పేజ్ 2 నవోదయ ఫలితాలలో సారపాక బ్రిలియంట్ స్కూల్లో చదువుతున్నటువంటి బి .కార్తికేయ సీటు సాధించడం పట్ల బ్రిలియంట్ నవోదయ కోచింగ్ డైరెక్టర్ డాక్టర్. బి.ఎన్.ఆర్ కార్తికేయకు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి సంవత్సరం నవోదయలో సీట్లు సాధిస్తూ ఎందరో విద్యార్థులను జాతీయస్థాయిలో నిలుపుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రయత్నిస్తే ప్రతి విద్యార్థి ప్రతిభావంతుడే"అనడానికి బ్రిలియంట్ నవోదయ కోచింగ్ విద్యార్థులే ప్రత్యక్ష నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఈనెల 28 నుండి నవోదయ కు కోచింగ్ ఇవ్వనున్నట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## ఉద్దీపకం పుస్తకాలు ముద్రణ, సరఫరా కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త : ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల గిరిజన ప్రాథమిక మరియు ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసించు గిరిజన విద్యార్థులకు ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు (ఉద్దీపకం వర్క్ బుక్2) ముద్రించి సరఫరా చేయటం గాను భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలో గల ప్రింటింగ్ ప్రెస్ దారుల నుండి స్వల్పకాలిక టెండర్లు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలల్లో సుమారుగా 13,206 మంది విద్యార్థులకు 30,89,784 పేజీలను ముద్రించి సరఫరా చేయవలసి ఉంటుందని అన్నారు. కావున ఆసక్తిగల ప్రింటింగ్ దారులు షార్ట్ టెండర్ ఫారాలను డిడి (టి డబ్ల్యూ) కార్యాలయం, ఐటీడీఏ, భద్రాచలం నుండి తగిన రుసుము డిడి రూపంలో చెల్లించి పొందవలసిందిగా ఆయన కోరుచూ, ఇట్టి టెండర్ ఫారంలను ఈనెల 28వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు సమర్పించాలని, సాయంత్రం ఐదు గంటలకు ఐటీడీఏ భద్రాచలం కార్యాలయంలో టెండర్ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. పూర్తి వివరములకు ఉపసంచాలకులు (గి,సం, శాఖ) ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం ఫోన్ నెంబర్లు 9701315526 మరియు 9182861609 ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.

## విజయోత్సవ సంబురాలు స్థానిక సంస్థల ఎన్నికల కొరకు స్టంట్

**-బీఆర్ఎస్ నియోజకవర్గ నేత మానె రామకృష్ణ**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయోత్సవ సంబురాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ఉనికి కాపాడుకునేందుకు స్టంట్ అని బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజజకవర్గ నాయకుడు మానె రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. ప్రజలను మభ్య పెట్టడం కోసం మాయమాటలతో ప్రజల్ని, రైతులని మళ్ళీ మోసం చేయడం కోసం రైతు భరోసా సంబరాలు చేసుకోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రైతుబంధు పథకం 11 సార్లు 80 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రైతుబంధు పథకం ద్వారా డబ్బులు చెల్లించడం జరిగిందని, ఆనాడు కరోనా సమయంలో కూడా ఎమ్మెల్యేల జీతాలు కూడా బందు పెట్టి రాష్ట్ర ఆర్థిక సంక్షోభ పరిస్థితులు ఇబ్బందిగా ఉన్న కూడా రైతు బంధు పథకాన్ని ప్రతి సంవత్సరం రైతులకు డబ్బులు చెల్లించడం జరిగిందని గుర్తు చేశారు. ఆనాడు కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా రైతులకు రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 60 మంది రైతులకు రుణమాఫీ చేయలేదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# "డ్రగ్స్‌కు నో చెప్పండి - సమాజాన్ని కాపాడండి"

**- టూ టౌన్ సీఐ ప్రతాప్**

**- పాలిటెక్నిక్ కళాశాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం**

రుద్రంపూర్, జూన్ 24 - (ప్రభాతవార్త):

మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజం కలిసి రావాలని "ఇది ఒక వ్యక్తిని చంపడమే కాదు, సమాజంలోని అన్ని రకాల సమస్యలకు దారితీస్తుంది. డ్రగ్కు నో చెప్పడంలో యువత అప్రమత్తంగా ఉండాలి మరియు బాధ్యతగా ఉండాలి" అని టూ టౌన్ సీఐ ప్రతాప్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు టూ టౌన్ సీఐ ప్రతాప్ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ... డ్రగ్స్ అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు. భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ తీసుకుని వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. సహనం కోల్పోయి ఇతరులపై దాడులు,



హత్యలు, దొంగతనాలాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలుపాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, టూటౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ

**- జీవో విడుదల చేసిన డీఈవో**



కొత్తగూడెం, జూన్ 24 - (ప్రభాతవార్త):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి మంగళవారం జీవో విడుదల చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే టీజేఎఫ్) విజ్ఞప్తి మేరకు ఈ జీవోను విడుదల చేశారు. ఈ కాపీని అందుకున్న వారిలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్ ,ఎండి షఫీ, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు చంద్ర నరసింహా రావు ,సాక్షి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో కృష్ణ గోవిందు ,సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రాజ్ కుమార్, మన తెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ క్రాంతి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్ మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రతీ ఒక్కరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**- త్రీటౌన్ సీఐ శివప్రసాద్**

కొత్తగూడెం క్రైం, జూన్ 24 - (ప్రభాతవార్త):

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు డి.ఎస్.పి రెహమాన్ సూచనలతో కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు నార్కోటిక్ పై యాంటీ డ్రగ్ సోల్జర్లు అవగాహన కార్యక్రమాన్ని కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ.. యాంటీ డ్రగ్స్ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 20 నుంచి 26 వరకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, యువత చెడు వ్యసనాల బారినపడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. వారి వల్ల వారి



కుటుంబం కూడా ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. ఇంట్లోని మగవారు బాగుంటేనే వారి కుటుంబం బాగుంటుందని అన్నారు. డ్రగ్స్ పై పోలీసు వారికి సమాచారం ఇవ్వాలనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1908, నేషనల్ టోల్ ఫ్రీ నెంబర్14446 కాల్ చేయగలరని కోరారు . ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ కుమారి, ఏఎస్ఐ బివిఆర్ రఘు, సిబ్బంది రామారావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌వోకు నివాళులర్పించిన ఐఎన్‌టీయూసీ నాయకులు

రుద్రంపూర్, జూన్ 24 - (ప్రభాతవార్త):

కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వంగల శ్రీనివాసరావు మృతికి ఐఎన్టీయూసీ నాయకులు నివాళులర్పించారు. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో 3 ఇంక్లైన్ బంగ్లోస్ ఏరియాలోని వారి క్వార్టర్ ఉంచిన మృతదేహాన్ని ఐఎన్టియుసి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,నాయకులు, అధికారులు,



సెంట్రల్ నాయకులు, బ్రాంచ్ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

# వీ.కే ఓ. సి నూతన కమిటీని ప్రకటించిన జనక్ ప్రసాద్

**- మంత్రిని కలిసిన నూతన కమిటీ**



రుద్రంపూర్, జూన్ 24 - (ప్రభాతవార్త):

కొత్తగూడెం సింగరేణి వీకే ఓసి ప్రాజెక్టు ఓబి నూతన కమిటీని ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ మంగళవారం ప్రకటించారు. నూతన కమిటీ ప్రాజెక్టు సెక్రెటరీగా జెట్టి మోహన్, ప్రాజెక్టు అసిస్టెంట్ సెక్రటరీగా బూరుగు సతీష్, జాయింట్ సెక్రటరీగా జోగు ప్రదీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కసనబోయిన రామ్మూర్తి నియమితులయ్యారు. కమిటీ నియామక పత్రం అందుకున్న సభ్యులు గా రెవెన్యూ, పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్దకు వెళ్లి మంగళవారం సచివాలయంలోని ఆయన చాంబర్లో పొంగులేటి ఆశీర్వాదం తీసుకున్నారు. తమను కమిటీలో నియమించేందుకు, ఏర్పాటుకు సహకరించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి, ఆల మురళీకి, నాగేందర్ త్రివేది, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, కార్పొరేట్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజ్, వికాస్ యాదవ్,ఆల్బర్ట్ నాగభూషణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ లకి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# జిల్లా పోలీస్ శాఖలో నిరుపయోగంగా ఉన్న వస్తువుల వేలం

**- ఈ నెల 26వ తేదీన జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేలంపాట**

కొత్తగూడెం క్రైం, జూన్ 24 - (ప్రభాతవార్త):



జిల్లా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న వస్తువులను గురువారం నాడు ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురం నందు బహిరంగ వేలం పాట ద్వారా విక్రయించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ వేలంపాటలో కంప్యూటర్ మానిటర్లు, సీపీయూలు, కీబోర్డులు, మోస్లు, యూపీఎస్ లు, ట్యాబ్ లు, యాపిల్ ఐ ప్యాడ్‌లు, ఇన్వర్టర్, ఇన్వర్టర్ బ్యాటరీలు, డ్రాగన్ లైట్లు, టార్చ్ లైట్లు, క్లోత్ టెంట్లు, టేబుళ్లు, కుర్చీలు, బీరువాలతో పాటు ఇతర ఫర్నీచర్ సామాగ్రిని, ఇతర వస్తువులకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి వేలంపాటలో ఆసక్తి ఉన్న వ్యక్తులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో పాటు ఒక జిరాక్స్ కాపీ తీసుకొని ఆర్ఎఐ అడ్మిన్ షేక్ లాల్ బాబు 8712682143 నంబర్‌కు సంప్రదించగలరని తెలియజేసారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- నిందితులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి**

కొత్తగూడెం టౌన్, జూన్ 24 - (ప్రభాతవార్త):



ఖమ్మం జిల్లాలో వైరా మండలం సిరిపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేజీ సిరిపురం గ్రామ ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం యొక్క చూపుడు వేలు,ముక్కు భాగాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ,దేశ ద్రోహం కేసులు నమోదు చేసి భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు.ప్రపంచ దేశాలు అంబేద్కర్ గారి మేధస్సును కీర్తిస్తూ ప్రపంచ మేధావిగా గుర్తిస్తుంటే ఇండియాలో మాత్రం ఇటువంటి ఘటనలు జరగడం పరిపాటిగా మారిందన్నారు. బహుజన సమాజం ఇకనైనా సోయి తెచ్చుకొని అగ్రవర్ణ పార్టీలకు ఓట్లు వేయకుండా మన ఓట్లు మనమే వేసుకుని రాజ్యాధికారం సాధిస్తే భవిష్యత్ లో అంబేద్కర్ కోసం మాట్లాడాలన్నా, విగ్రహాన్ని ముట్టుకోవాలన్నా భయపడేలా చట్టాలు చేయవచ్చన్నారు. అంబేద్కర్ వ్యతిరేక శక్తులారా ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు వీరు నాయక్, అల్లకొండ శరత్, ధనుంజయ్, సోను, జైసింగ్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బోడాయికుంట గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు



**ఆళ్ళపల్లి జూన్ 24 ప్రభాతవార్త:**

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ముందస్తుగా జాగ్రత్తలో భాగంగా డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో బోడాయికుంట ఈదుళ్ళ గ్రామాలలో మంగ్లవారం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రాథమిక వైద్య వైద్యాధికారి సంఘమిత్ర అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సమయంలో ముందస్తుగా బోడాయికుంట ఈదుల్ల గ్రామాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఈ రెండు గ్రామాలలో సాధారణంగా వైరల్ ఉన్నవాళ్లకు డెంగ్యూ 19 మలేరియా19 పరీక్షలు చేశామని ఈ పరీక్షలలో ఎవరికి కూడా ఏమీ లేదని వారన్నారు. సీజనల్ వ్యాధులకు మందుల పంపిణీ చేయడం జరిగిందని ఈ వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని నీళ్ల వేడి చేసి చల్లార్చి తాగాలని ఆహార పదార్థాలు తీసుకునే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించి ఇండ్ల చుట్టుపక్కల నీటిని నిలువలు లేకుండా చూడాలని వాటి వలన దోమల బెడద ఎక్కువగా ఉంటుందని జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అన్నారు.

# శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవు

**- జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**

**- చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ**

**- వివిధ కేసుల్లో ఘర్షణలకు పాల్పడ్డ పదిమంది రిమాండ్‌కు తరలింపు**



**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ మండలంలో శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మరియు చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ హెచ్చరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల చంద్రుగొండ మండలంలో కొంతమంది ఘర్షణలకు పాల్పడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తున్న పదిమంది వ్యక్తులను రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన బత్తుల సాయిరాం, బత్తుల గణేష్, బత్తుల శ్రీను, బత్తుల గురుస్వామి, బత్తుల వెంకటేశ్వర్లు, దేరంగుల విజయ్ కుమార్, దేరంగుల సంతోష్ కుమార్, పోకులగూడెం గ్రామానికి చెందిన బానోతు లచ్చిరాం, బానోతు నరసింహ, బానోత్ అనసూర్య, లపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. అయన్నపాలెం లో కొట్లాట కేసులు ఏడుగురిపై, పోకలగూడెంలో దారి వివాదంలో జరిగిన ఘర్షణపై ముగ్గురును రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. చంద్రుగొండ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ చట్టాన్ని ఎవరు చేతిలో తీసుకున్న ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించేది లేదన్నారు. శాంతి భద్రతల విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఘర్షణలకు ఎవరు పాల్పాడిన వారు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైతే బైండవర్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. మండలంలో అందరూ సోదర భావంతో మెలగాలని కోరారు.

# పంచాయతీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**- ఎంపీడీవో కార్యాలయంలో బీఆర్ఎస్ వినతి**



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 24 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో గల 31 గ్రామ పంచాయతీలలో అధ్వాన స్థితిలో చేరుకున్న పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, దోమల నివారణ, మురుగు కాలంలో బ్లీచింగ్ బావులలో బ్లీచింగ్ గ్రామాలలోని రోడ్డు పక్కన పెరిగిపోయిన చెత్తాచెదారాలు పిచ్చి మొక్కలు తొలగింపు లాంటి పనులను విస్మరించి గ్రామ ప్రజలను విష జ్వరాల బారిన పడడం జరుగుతుంది ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల సిబ్బందికి తగు జీతం చెల్లించి గ్రామాలలో అన్ని కార్యక్రమాలపై దృష్టి సారించాలని లేకపోతే బి ఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తుందని తెలియజేస్తూ సుమారు పది రోజులలో ఈ సమస్యలన్నీ పరిష్కరించకపోతే మండల ఆఫీసులో, గ్రామ పంచాయతీ ఆఫీసులను బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడి తప్పదని అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తాడూరి రజాక్, కోరం చంద్రశేఖర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇగ్బాల్ పాషా, బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి బట్టు కనకరాజు, మాజీ వార్డు సభ్యులు శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శీను, చిర్రా వెంకన్న, గోనె సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తుంపిరి ప్రసాద్, జక్కుల శీను, తరాల మహేష్, రాజవరపు మురళి,బాలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత మోదీ

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 24 - ప్రభాతవార్త:**

శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత నరేంద్ర మోదీ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ లోని మహిళా మోర్చా ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం తుదిదాకా పోరాడిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అన్నారు. 370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా కోసం పరితపించిన నాయకుడన్నారు. శ్యాంకర ముఖర్జీ బలి దివాస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు పంపిణీ చేసిన నాయకులను అభినందించారు అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని ఆయన కోరారు కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్. స్టేట్ కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్. పార్లమెంట్ కో కన్వీనర్ జిల్లారపు శ్రీనివాస్ రావు. రెడ్డెం నవీన్. కవిత. ధనలక్ష్మి. అరుణ. కళావతి. శ్రీలత పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన టూటౌన్ సీఐ



**కొత్తగూడెం క్రైం, జూన్ 24 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం టూటౌన్ పరిధిలోని రౌడీ షీటర్లకు సీఐ ప్రతాప్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ముఖ్యంగా రామవరం రుద్రంపూర్ గౌతంపూర్ ప్రాంతాలలో సింగరేణి సింగరేణి సంస్థ తో అనుబంధం కలిగినటువంటి ప్రాంతము ఈ ప్రాంతము అనేక సంవత్సరాలుగా రౌడీషీటర్లకు దొంగలకు అధికంగా ఉన్నారు ఉన్నది.... ఈరోజు రౌడీలు రౌడీషీటర్లందరినీ పోలీస్ స్టేషన్లు పిలిపించి అనవసరమైనటువంటి కొట్లాటలలో భూతగాధల విషయాలలో గాని రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైనటువంటి చర్యలు ఉంటాయని హెచ్చరిక చేశారు.




# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొత్తగూడెం కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్

**- పరామర్శించిన కొత్వాల శ్రీనివాస్**

**పాల్వంచ టౌన్, జూన్ 24 - ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొత్తగూడెం నూతన కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్‌ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. మంగళవారం పాల్వంచ పట్టణ పరిధి జన్కో కాలనీలోని శ్రీకాంత్ నివాసానికి వెళ్లిన కొత్వాల ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయాల నుండి త్వరగా కోలుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతి వర్ధన్,బొందిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గ్రామాల్లో పర్యటించిన ఏఎస్పీ, డీఎస్పీలు

**పాల్వంచ క్రైం, జూన్ 24 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ జి నరేందర్, పాల్వంచ సబ్ డివిజన్ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్‌లు పాల్వంచ మండలం రూరల్ పరిధిలో లోని వలస ఆదివాసి గ్రామమైన మల్లారం గ్రామపంచాయతీలోని మామిడికుంట గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రజలతో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ జి.నరేందర్ మాట్లాడుతూ... వలస ఆదివాసీలకు పోలీసు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు. అలాగే ఎలాంటి సంఘవిద్రోహశక్తులకు సహకరించకూడదని మావోయిస్టులకు సహకారం చేయకూడదని ప్రజలు అందరూ ప్రశాంతంగా జీవించాలని పోలీసు వారికి సహకరించాలని అదేవిధంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచారం పోలీసు వారికి అందించగలరని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్న కష్టాలు ఉన్న పోలీసు వారికి చెబితే వారికి ఎల్లవేళలా పోలీస్ వారు సహకారం చేస్తారని భరోసా కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా మామిడికుంట ఆదివాసి గ్రామ ప్రజలకు దుప్పట్లు అలాగే చిన్నపిల్లలకు స్టడీ మెటీరియల్స్ అందించడం జరిగింది. ఇందులో పాల్వంచ రూరల్ ఎస్సై బి సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# రైతు విజయోత్సవ సంబరాలు...

**- సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు**

**పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**బోనకల్, ప్రభాతవార్త :**

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు అన్నారు. స్థానిక రైతు వేదిక వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు అధ్యక్షతన కర్నాటి రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం రైతు భరోసా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. రైతు భరోసానిధులకు సంబంధించి తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల నిధులు రైతుల ఖాతాలలో జమ చేయడం శుభపరిణామమన్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని రైతులు, పార్టీ నాయకులు... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రైతుల పక్షపాతి అన్నారు. కేవలం18 నెలల్లో రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్ లు అందించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు



# ప్రజా ప్రభుత్వంలో పండుగగా వ్యవసాయం

**- రైతు భరోసా విజయోత్సవ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు**



**మధిర జూన్ 24 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలతో పాటు రైతు సంక్షేమానికి ప్రాధాన్యతతో కృషి చేస్తున్నదని రాష్ట్రంలో వ్యవసాయం పండగలా మారిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బండారు నరసింహారావులు అన్నారు. మంగళవారం మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సూరం శెట్టి కిషోర్ ఆధ్వర్యంలో రైతు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తు న పాల్గొన్నారు. సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం పట్ల రైతుల కుటుంబాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా 2 లక్షల రూపాయల లోపు రైతుల రుణాలను మాఫీ చేయడమే కాకుండా రైతులకు రైతు భరోసాను రైతు బీమాను చెల్లించిన ఘనత ప్రజా ప్రభుత్వానిదేనన్నారు. రైతుల పంట లకు గిట్టుబాటు ధరను అందించడంతోపాటు పండించిన పంటను పారదర్శకంగా కొనుగోలు చేసి సన్న ధాన్యానికి బోనసులు చెల్లించి నా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రైతుల సంక్షేమానికి మహిళల ఆర్థిక స్వావలంబన ను మేలవించి పంటలు కొనుగోలు స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టడం ఓ గొప్ప పరిణామం అన్నారు. అలాగే వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాపన వాటి అభివృద్ధి, పరోక్షంగా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, గిడ్డంగుల నిర్మాణాలు, మార్కెట్ కమిటీల ద్వారా రైతు ఉత్పత్తులను రైతులకు అవసరమైన వస్తువులను విక్రయించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పాలనను అందిస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు రైతులు మహిళలు యువత అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు చావా వేణు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, సీనియర్ నాయకులు పాటి బండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, చిలువేరు బుచ్చి రామయ్య, జహంగీర్, పత్తిపరపు సంగయ్య, ముప్వ వెంకయ్య బాబు, పులిబండ్ల చిట్టిబాబు, బుల్లెద్దు రాజేంద్ర, మోదుగు బాబు, కోట డేవిడ్, సంపసాల రామకృష్ణ, షేక్ జాకీర్, నూర్ మొహమ్మద్, ఆదూరి శీను, ఎండి రహీం,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ షేక్ షన్ను, శ్రీ లక్ష్మీస్వాతి పాల్గొన్నారు.

# నాపై తప్పుడు కేసులు పెట్టిస్తుండ్రు..

**- భూమి అమ్మిన మా పెద్దమ్మ, పెదనాన్నలను**

**మాయమాటలతో వశపరచుకుని నాటకం ఆడిస్తున్నారు..**

**- ఎంతో అన్యోన్యంగా ఉన్న కుటుంబం మాది**

**- కావాలనే కుట్రలు చేసి.. తప్పుడు కేసు నమోదు చేశారు**

**- నన్ను ఆర్థికంగా నష్టపరచాలని మా బాబాయే**

**ఆడుతున్న నాటకం**

**- నాతో బయానా కట్టించి.. వేరొకరికి అమ్మకం**

**- ఇది న్యాయమా అని ప్రశ్నిస్తే.. సంతకాలు పోర్జరీ అంటున్నారు**

**- ఎంతటి న్యాయ పోరాటానికైనా సిద్ధం**

**- విలేకరుల సమావేశంలో బాధితుడు మిడికంటి**

**రాజశేఖర్ రెడ్డి**



**కూసుమంచి, జూన్ 24 (ప్రభాతవార్త) :**

తమది ఎంతో అన్యోన్యమైన కుటుంబం అని, అంతటి మంచి కుటుంబాన్ని తమ బాబాయి మిడికంటి చినవెంకటరెడ్డి కావాలని విచ్ఛిన్నం చేయాలని తనపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నాడని ఓ బాధితుడు వాపోతున్నాడు. మంగళవారం కూసుమంచి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంరూరల్ మండలం, ముత్తగూడెం గ్రామపంచాయతీ పరిధి, గొల్లగూడెంకు చెందిన మిడికంటి రాజశేఖర్ రెడ్డి, తన సొంత పెద్దమ్మ, మిడికంటి దమయంతి, పెద్దనాన్న మిడికంటి అబ్బిరెడ్డిలకు కూసుమంచి మండలం, జక్కేపల్లి గ్రామంలో గల సర్వేనంబర్ 718/ఆ1, 946,950/ఆ, 950ఈ లలో గల 3ఎకరాల11గుంటల వ్యవసాయ భూమి ఉంది. అట్టి భూమిని దమయంతి, అబ్బిరెడ్డిలు రాజశేఖర్ రెడ్డికి ఎకరం రూ.10లక్షల చొప్పున అమ్మేందుకు సిద్ధమై తన వద్ద బయానా పత్రం రాయించుకుని ముందుగా రూ.10లక్షలు నగదు రూపంలో, రూ.19లక్షలు బ్యాంకు నుంచి చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ అగ్రిమెంట్ 2022వ సంవత్సరం జూలై 4వ తేదీన జరిగిందని, ఇంకా మిగిలిన రూ.2లక్షల 10వేలు చెల్లిస్తే తనపేరున రిజిస్ట్రేషన్ చేయిస్తామని ఆనాడు అంగీకరించారని తెలిపారు. ఈ క్రమంలో ఖమ్మంరూరల్ మండలం సీపీఐ నాయకుడు మిడికంటి చినవెంకటరెడ్డి చొరవ తీసుకుని, తనపై కక్షకట్టి పెద్దమ్మ దమయంతి, అబ్బిరెడ్డిలను మాయమాటలతో తనవైపు మలచుకుని బయానా అగ్రిమెంట్ లో సంతకాలు ఫోర్జరీ అని, డబ్బులు కూడా తమకు ఇవ్వలేదని అబద్ధం ఆడుతూ తనపైనే తప్పుడు కేసు నమోదు చేయించారని ఆరోపించారు. అదే భూమిని వేరేవాళ్లకు అమ్మి, రిజిస్ట్రేషన్ చేస్తుండగా తాను ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయిస్తున్నారని వాపోయాడు. దీనంతటికీ కారణం తన బాబాయేనని, తమ కుటుంబం ఎంతో ప్రేమానురాగాలతో, అన్యోన్యంగా ఉండే వారమని, తన బాబాయికి ఇద్దరు కూతుళ్ల వివాహాలకు తాను, తన భార్య కాళ్లు కడిగి కన్యాదానం చేశామని, ఇంత చేసినా మా బాబాయి దుర్బుద్ధితో తమపై కక్షకట్టి వయసు పై బడిన తమ పెద్దమ్మ, పెదనాన్నలతో అబద్ధం ఆడిస్తున్నాడని వాపోయాడు. ఇప్పటికైనా తనకు ముందుగా జరిగిన భూమి బయానా అగ్రిమెంట్ ప్రకారం తనకు న్యాయం చేయాలని మీడియా ద్వారా అధికారులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు.




# అంగరంగ వైభవంగా జెండా పండుగ జరపాలి

**- జిల్లా ఇన్చార్జ్ కందకట్ల విజయ మాదిగ..**

**చింతకానీ ప్రభాతవార్త జూన్ 24 :**



అంగరంగ వైభవంగా జెండా పండుగ జరపాలని జిల్లా ఇన్చార్జి కందకట్ల విజయ మాదిగ తెలిపారు మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా విజయ మాదిగ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో తక్షణమే గ్రామ కమిటీలు నిర్వహించాలని అలాగే ఎమ్మార్పీఎస్ పండుగ పేరుతో దిమ్మెల్లలేని ఎమ్మార్పీఎస్ గ్రామాలను తక్షణమే గుర్తించి ఎమ్మార్పీఎస్ దిమ్మల నిర్మాణం పూర్తి చేయాలన్నారు జులై 7న వర్గీకరణ సాధించుకున్న తర్వాత కృష్ణ మాదిగ పోరాట ఫలితానికి ఎమ్మార్పీఎస్ విజయ్ చంద్రిక గా ప్రతి గ్రామంలో జండా ఆవిష్కరణలు ఘనంగా జరపాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ ఎంఎస్పి ఉపాధ్యక్షుడు కట్టా వెంకటేశ్వర్లు నాయకులు చాట్ల రాజేష్ మాదిగ, వేర్పుల హరికృష్ణ, కుక్కల దిలీప్, కుక్కల శ్రీకాంత్, తుంగ ఆదం, జలపల్లి మధు, పగిడిపల్లి నాగేశ్వరరావు, గద్దల మహేష్, పగిడపల్లి శివ, గుర్రం రాజేష్, సంపంగి బాలకృష్ణ, గుండె జాని, పల్లె పోగు వెంకటేశ్వర్లు, కొల్లి నాగయ్య, తుంగ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా టిఎస్‌యుటిఎఫ్

**- జిల్లా కోశాధికారి వల్లంకొండ**

**బోనకల్, ప్రభాతవార్త:**

టియస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి సంఘ సభ్యత్వం,జనరల్ ఫండ్ క్యాంపెయిన్ ను మండలంలో ఘనంగా ప్రారంభించామని జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలో ముష్టికుంట్ల, చిరునోముల,బోనకల్లు, రావినూతల, గోవిందాపురం, జానకిపురం, బ్రాహ్మణపల్లి, కలకోట, ఆళ్లపాడు ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులందరిని కలుసుకొని సంఘ సభ్యత్వం,జనరల్ ఫండ్ తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ క్యాంపెయిన్ లో పాల్గొన్న జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి టీఎస్‌యుటిఎఫ్ ఎంతో కృషి చేసిందని భవిష్యత్తులో కూడా విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలలనే అభివృద్ధి చేసి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు .దిశిళీ రద్దు, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లుల మంజూరు, పీఆర్‌ఎస్ తదితర సమస్యల పరిష్కారానికి టీఎస్‌యుటిఎఫ్ కృషి చేస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు జి. చిన్న రంగారావు, గుగులోతు. రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సదాబాబు,బానోతు శారద, మండల కమిటీ సభ్యులు బి సౌభాగ్య లక్ష్మి,జె. కోటయ్య, ఏ నాగేందర్, జి నిర్మల, కే లక్ష్మణరావు, . కే. పద్మావతి ,జి.శ్రీనివాసరావు, డి. వీరన్న, యు. గంగాభవాని,బంగారయ్య, ఆర్ .శ్రీనివాసరావు, జి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం విజయవంతం చేయాలి

- వీసీలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణారావు
- ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

**కొత్తగూడెం, జూన్ 24 – ప్రభాతవార్త:** ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జితేష్ వి.పాటిల్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలసి ఐ డి ఓ సి కార్యాలయం నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ... 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కోఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.





వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... 58,345 దరఖాస్తులను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించామని, దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి, దరఖాస్తులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వన మహోత్సవం లో భాగంగా 70 లక్షల మొక్కలను నాటేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. వనమహోత్సవం లో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేసేలా విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో అందరూ భాగస్వాములు కావాలి

- వారోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైం, జూన్ 24 – ప్రభాతవార్త:** యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఎస్పీ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరఫున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు, సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు. ఈ డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. యవత, విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులు వారికి సమాచారం అందించాలని అన్నారు. అనంతరం మిషన్ పరివర్తన్ మాదక ద్రవ్యాల సమాజ నిర్మూలనే లక్ష్యంగా తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించి డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సైనికుల వలె పాటుపడాలన్నారు. డ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదు చేసుకోవడానికి లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, 1టౌన్ సీఐ కరుణాకర్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి, ఆర్ఐలు నరసింహారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




# ముఖం సాటేసిన రూతుపవనాలు

- ఆందోళనలో అన్నదాతలు
- పత్తి మొక్కలు మొలకెత్తనందుకు సింక్లేర్ల తో నీటిని పెడుతున్న అన్నదాతలు
- వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు

**చంద్రుగొండ ప్రభాతవార్త :** జూన్ నెల పూర్తికావస్తున్న వర్షాలు వడకపోవడంతో అన్నదాత ముఖం లో ఆనందం పోయి ఆందోళన మొదలైంది గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మే నెలలో వర్షాలు పడడంతో ఈ ఏడాది రూతు పవనాలు ముందుగానే వచ్చాయని వార్తలు రావడం జూన్ నెలలో వర్షాల కోసం ఎదురుచూస్తూ అన్నదాతలు జూన్ మొదటి వారంలోని మండలంలో కొందరు రైతులు పత్తి విత్తనాలు వేయగా జూన్ 9 న రాత్రి ఒక్క వర్షం తప్ప ఇప్పటివరకు వర్షాలు లేక రుతుపవనాలు ముఖం చాటేయడంతో వర్షం కంటే ముందు వేసిన విత్తనాలు కొన్నిచోట్ల మొలవుగా మరికొన్నిచోట్ల సరిగా మొలక పోవడంతో పది రోజులు దాటిపోతున్న వర్షాలు రాక పోవడం. మరో ప్రక్క మొలసిన మొక్కలకు రైతులు పై పాట్లు చేయడం వర్షం తర్వాత వేసిన పత్తి విత్తనాలు వర్షాల్లేక సరిగా మొలవక పోవడంతో మొక్కల ను ఎట్లాగైనా మొలిపించి బ్రతికించే అందుకు కొందరు రైతులు బోర్ల అవకాశం ఉన్న వారు సింక్లేర్ల సహాయంతో నీటిని పెడుతున్నారు అదేవిధంగా మరికొందరు బోదే పత్తి పెట్టేందుకు సిద్ధంగా బోదే కాలవల లో నీరు పెడుతున్నారు . అందులోనే భాగంగానే చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామానికి చెందిన కొండారపు వెంకటేశ్వరరావు అనే యువరైతు గత పది రోజుల క్రితం వర్షాలు కురుస్తాయి అని ఆశతో 12 ఎకరాలలో పత్తి విత్తనాలు వేయగా వర్షాలు సరిగా పడకపోవడంతో సగం విత్తనాలు మలవగా మరో సగం విత్తనాలు మొలపించేందుకు గత మూడు రోజుల నుండి రాత్రి పగలు నిద్ర ఆగారాలు మరిచి 10 ఎకరాలకు పైగా స్పిన్కర్ల సహాయంతో నీటిని పెట్టడంతో విత్తనాలు మొలిచాయని తెలిపారు. వర్షం వస్తుందని చూస్తూ నీరు పెట్టకపోతే ఆదిలోనే లక్షల్లో నష్టం వచ్చేది అంటూ తెలిపారు నీటి అవకాశము లేని పత్తి చేను సంగతి అంతే సంగతి అంటూ తెలుపుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రైతులు మిర్చినీ తగ్గించి పత్తి ఎక్కువ శాతం వేసేందుకు సిద్ధంగా ఉంటే రుతుపవనాలు ముఖం చాటియడంతో అన్నదాతలు అందరూ ఆందోళనలో పడ్డారు ఇప్పటికే రైతులందరూ విత్తనాలు భూమిలో వేసి వర్షం కోసం ఎదురుచూస్తున్నా నారు, మరి కొన్ని రోజులు వర్షాలు రాకపోతే ఒక్కో రైతు ఆదిలోని లక్షల రూపాయలు నష్టం వస్తుంది అన్నదాతలను ప్రభుత్వము ఆదుకోకపోతే ఆత్మహత్యలు తప్పు అంటూ తెలిపారు.







# రైతులకు ఎక్కడా ఇబ్బంది రాకుండా చూడాలి- కలెక్టర్ దురిశెట్టి

- రైతునేస్తం కార్యక్రమానికి హాజరైన కలెక్టర్
- కూసుమంచి రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్
- వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుభరోసా సంబురాలు

**కూసుమంచి, జూన్ 24 (ప్రభాతవార్త) :** రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల విషయంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చూడాలని కలెక్టర్ దురిశెట్టి అరవింద్ అన్నారు. మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా కూసుమంచి రైతువేదిక నందు తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా సంబురాలలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో హైదరాబాద్ లో జరిగిన సంబురాలను కలెక్టర్ రైతులతో కలిసి రైతువేదికనందు వీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రైతులనుద్దేశించి మాట్లాడారు. అధికారులు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు 9రోజులలో రైతులందరి ఖాతాలలో పంటసాయం అందించిందన్నారు. ఈ నిధులు రైతులు విత్తనాలు, ఎరువులకోసం పెట్టుబడిగా వాడుకోవాలన్నారు. ఖమ్మంజిల్లాలో రైతు భరోసాకు 3,53794 మంది రైతులకు రూ. 4.36 కోట్లు ఖాతాలలో జమయ్యాయన్నారు. రైతులు ఏ సమస్య వచ్చినా ఏఈవో, ఏవో, ఏడీఏలకు సమాచారం అందించి తగిన సాయం పొందాలని సూచించారు. సకాలంలో రైతులకు పెట్టుబడి సాయం అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, విద్యుత్ శాఖ డీఈ, కూసుమంచి డివిజన్ ఏడిఏ సరిత, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి వాణి, ఉద్యాన శాఖ అధికారి అపర్ణ, ఏఈవోలు ప్రియాంక, రవీందర్, రవికుమార్, రైతులు పాల్గొన్నారు.





# మత్తు పదార్థాల వల్ల జీవితాల్ని నాశనం చేసుకోవద్దు

**యువత మేధాశక్తిని కోల్పోవద్దు**
**స్లోగన్ రైటింగ్ కాంపిటేషన్ పోటీలు**
**ప్రతిభ చూపిన విజేతలకు బహుమతులు**
**అడిషనల్ డీసీపీ లాండ్ ఆర్డర్ ప్రసాదరావు**

క్రైమ్ ఖమ్మం జూన్ 24 ప్రభాత వార్త : నేటి సమాజంలో నేటి సమాజంలో మత్తు పదార్థాలవల్ల యువత జీవితాలను నాశనం చేసుకోవద్దనీజిల్లా అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ కె ఆర్ కె ప్రసాద్ రావు పిలుపునిచ్చారు, మంగళవారం నగరంలోని హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో, ఇందిరానగర్, ఎస్సార్ నగర్, విద్యాలయ కళాశాలలో పోలీసుఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా హవేలీ ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ అధ్యక్షతన విద్యార్థులకు స్లోగన్ రైటింగ్



కాంపిటీషన్ నిర్వహించారు, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రసాదరావు మాట్లాడుతూ ప్రధానంగా యువతీ యువకులు తమ మేధాశక్తిని వృధాగా కోల్పోవద్దని వివరించారు, మాదకద్రవ్యాలు నిర్మూలన అందరూ బాధ్యతగా చేసుకోవాలని మత్తు పదార్థాలు ఒకసారి వాడిన వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు, గంగా డ్రగ్స్ ఉపయోగాలు యూత్ సోషల్ స్టేటస్ ఫ్యాషన్ ఎంచుకుంటున్నాను దీనివల్ల విలువైన జీవితాలు నష్టపోతారని తెలిపారు, తద్వారా సహనం కోల్పోయి త్వరలో పై దాడులు హత్యలు దొంగతనాలకు నేరాలకు






పాల్పడే ప్రమాదం ఉందని సూచన చేశారు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన సూచన పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు, విద్యాలయాలు కళాశాలలు తదితర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్న విక్రయిస్తున్న పోలీసులకు సమాచారం అందించాలని కోరారు, నినాద రచన పోటీల్లో ప్రతిభ చూపుల ఉద్యోగులకు బహుమతుల సైతం అందజేశారు, అనంతరం అంతర్జాతీయ మాధవ ద్రవ్యల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో టి జిఏఎన్ బి డిఎస్పి శ్రీధర్ ఇన్స్పెక్టర్ విజయ్ అర్బన్ పోలీస్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ విద్యాలయ కళాశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బంధం పాల్గొన్నారు

# అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు వైద్య అధికారులు

**పోలీసుల దాడులు లింగ నిర్ధారణ చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు**

ఖమ్మం జూన్24, ప్రభాత వార్త: ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డు లో అన్నవరపు అంజిరెడ్డి అనే ప్రైవేట్ ఎలక్ట్రిషన్ తన ఇంట్లో అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ



మంగళవారం పట్టుబడ్డాడు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంహెచ్ఎన్ డాక్టర్ సైదులు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది తో కలిసి అక్రమంగా స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్న నిందితుడు అన్నపురెడ్డి అంజిరెడ్డి స్కానింగ్ మిషన్ తో పరీక్షలు నిర్వహిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. నిందితుడిని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించి కేసు నమోదు చేయడం జరిగింది. స్కానింగ్ మిషన్ దానికి సంబంధించిన పరికరాలని పంచినామా చేసి సీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ కళావతి భాయ్ మాట్లాడుతూ



జిల్లాలో అక్రమంగా స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నటువంటి నిందితులని వదిలే ప్రసక్తే లేదని, వారిని దోషులు చట్టం ముందు నిలబెట్టి కఠినమైన శిక్షలు వేయించే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ ఆపరేషన్ లో ఏసిపి టాస్క్ ఫోర్స్ ఏసిపి రవి , వారి సిబ్బంది,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, ,సబ్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుమ్ముగూడెం పరిధిలో గల సబ్ సెంటర్ ములకపాడులో గల అచ్చుతాపురం గ్రామాన్ని డా.రుక్మాకర్ సందర్శించి గ్రామస్థులకు సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. వర్ష కాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధులు దోమల ద్వారా వస్తాయని వివరించారు. కావున ప్రజలు వాడుకునే నీటి కుండీలను రెండు మూడు రోజులకు ఒకసారి శుభ్రంగా కడుకోవాలని సూచించారు. ఈ సీజన్ లో నీరు వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని, దోమ తెరలు వాడాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.అదేవిధంగా ఆర్ఎంపీ పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ల్యాబ్లు కూడా అనుమతి లేకుండా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ ఎస్.గంగాధర్ గౌడ్, ఆశాలు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్టాండ్లో పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ సురేఖ ఖమ్మం డ్యూటీ చేస్తుండగా బస్సులో రూ.15 వేల రూపాయల విలువ గల ఒక సెల్ ఫోన్ దొరికింది. అది తీసుకువచ్చి స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావుకు అప్పగాజెప్పగా అప్పచెప్పినది ఆ ఫోన్ కు వచ్చే ఫోన్ నెంబర్లు ఆధారంగా ఆ ఫోను గిరిజన కార్పొరేషన్ లో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న భూక్య బాలుగా గుర్తించారు. అట్టి ఫోనును బాలుకు మంగళవారం అప్పగించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఆర్టీసీ డిపో బృందానికి బాధితుడు భూక్య బాలు ధన్యవాదాలు తెలిపారు.

## పర్ణశాల దేవాలయంకు చెందిన షాపుల లైసెన్స్ల కొరకు టెండర్లు ఆహ్వానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలం పర్ణశాల దేవాలయానికి సంబంధించిన ఫ్యాన్సీ షాపు, చెక్కబొమ్మలషాపు, కొబ్బరిచిప్పల సేకరణ, ఫోటోలు తీసే లైసెన్స్, పాదరక్షణలు భద్రపరుచు లైసెన్సు హక్కుల కొరకు ఈ నెల 27న బహిరంగ వేలం నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆసక్తి గల వారు ఉదయం 11 గంటలకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కార్యాలయమైన తానీషా కళ్యాణం నందు జరిగే వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.




## ఎస్బిఐ ఖమ్మం రీజియన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**రక్తం దానం చేసిన, 123 మంది ఉద్యోగులు**



ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త : ఎస్బిఐ బ్యాంక్ 70వ వ్యవస్థాపక వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమ దేశ వ్యాప్తంగా 70 వేల యూనిట్స్ రక్తదాన చేసే కార్యక్రమం లో భాగంగా మంగళవారం ఖమ్మం రీసన్ పరిధిలో మమత మెడికల్ రోడ్డు బ్రాంచ్ ఆవరణలో బ్యాంకు ఉద్యోగులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో , ఎస్బిఐ ఉద్యోగులు , 123 మంది కి పైగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిధిగా రీజియన్, రీజినల్ మేనేజర్ బి.రాజశేఖర్ ప్రారంభం చేసారు. ఏజీఎం మోహన్ నాయక్ , ఎస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ఏజీఎం. షేక్.ఇబ్రహీం , రీజినల్ సెక్రటరీ. శివకుమార్ , హెచ్ ఆర్ మేనేజర్ ఉదయ్ , స్టాఫ్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నందన్ , రీజినల్ సెక్రటరీ చిన్నప్పరెడ్డి , వివిధ శాఖల మేనేజర్స్ వారి బ్యాంక్ సిబ్బంది పాల్గొని రక్తదానం చేసి కార్యక్రమను విజయవంతం చేసినారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ తో పాటు గిఫ్ట్ ను కూడ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు రక్తందానం చేసి ఇతరులను ఆదుకోవాలని అదేవిధంగా తలసేమియా గ్రస్థులు, నిరుపేద పిల్లలకు ఉపాయోగపడే విదంగా ఖమ్మం లోని తలసేమియా గ్రస్తులకు చికిత్స చేస్తున్న. తలసేమియా, సిక్లే సెల్ సొసైటీ, ఖమ్మం, ట్రస్ట్ కు రక్తం పాకెట్స్ ను అందచేసినారు.

## చెల్లని చేక్కు కేసులో 6 నెలలు జైలు శిక్ష

ఖమ్మం లీగల్,ప్రభాతవార్త : ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన మహ్మద్ జూనిమియా కి చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్ష తోపాటు పిర్యాదికి రెండులక్షల ఇరవైయి నాలుగు వేయిల రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాది కారి ఏపూరి బిందు ప్రియ ముంగళ వారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ముదిగొండ మండలం పెద్ద మండవ గ్రామానికి చెందిన తాళ్ళూరి శీతయ్య పిర్యాది వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల నిమిత్తం రెండులక్ష రుపాయలు 25 ఆగష్టు2018 నాడు అప్పు తీసుకున్నాడు పిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా 10 మార్చి 2021నాడు రెండు లక్షల ఇరవై నాలుగు వేయిల రూపాయలకు చెక్కు జారి చేసినాడు పిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా నిందితుని బ్యాంక్ ఖాతా మూసివేసినట్లుగా బ్యాంక్ వారు మేమో జారి చేయగా పిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీస్ జారి చేసి కోర్టులో ప్రేవేటు కేసు దాఖలు చేసినారు. కేసును విచారించిన న్యాయది కారి నేరం ఋజువుకావడంతో పై విధంగా శిక్ష విదిస్తు తీర్పు చెప్పారు. ఇదే నిందితునికి మరో కేసులో గూడ 6 నెలలు జైలు శిక్షతో పాటు పిర్యాదికి నష్టపరిహారం క్రింద లక్ష రూపాయలు చెల్లించాలని పై కోర్టు న్యాయాది కారి మంగళవారం తీర్పు చేప్పారు.

# నీళ్లు ఇచ్చేవరకు నిలదీస్తాం

- ఎన్నికల కోసమే రైతుభరోసా
- ఆంధ్రాకు నీళ్లించేందుకు కుట్ర
- ఈ నెల 30న పూసుగూడెం వద్ద ఆందోళన
- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24 :

ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లాలో అభివృద్ధి శూన్యమని, సీతారామా ప్రాజెక్టు ద్వారా జిల్లాకు నీళ్లివ్వకుండా ఇక్కడి రైతులను విస్మరించి ఖమ్మం జిల్లాకు నీళ్లు తరలించుకుపోతున్నారని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇక్కడి రైతులకు చుక్క నీరివ్వకుండా ఖమ్మం జిల్లాకు సీతారామా ప్రాజెక్టు నీళ్లు తీసుకెళ్లడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ జిల్లాకు నీళ్లించేవరకు ముగ్గురు మంత్రులను, కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఇప్పటివరకు సరిగా రుణమాఫీ కాలేదని, రైతు భరోసా పేరుతో రైతులను ముంచారన్నారు. ఇప్పటివరకు ఇలాంటి దౌర్భాగ్యమైన ప్రభుత్వాన్ని చూడలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు గతేడాది ఆగస్టు 15న ఆరుగురు మంత్రులు మూడు హెలీకాప్టర్లలో వచ్చి ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద హడావుడిగా సీతారామా ప్రాజెక్టును ప్రారంభించారని, ఎక్కడా కూడా చుక్కనీళ్లు ఇచ్చినట్లు లేదన్నారు. ఆంధ్రాకు నీళ్లు ఇచ్చే కుట్ర జరుగుతుందన్నారు. చంద్రుగొండ మండలం వద్ద రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండానే టెండర్లు పిలిచారన్నారు. ఈ నెల 30న పూసుగూడెం వద్ద భారీ ఆందోళన కార్యక్రమాన్ని బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక ఎన్నికల కోసమే రైతుభరోసా ఇచ్చారని, ఇది ఎన్నికల భరోసా అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అడపా అప్పారావు, అక్కి నర్సింహారావు, వేర్పుల సురేష్, బోశెట్టి రవి, రామకోటి, యాదగిరిగౌడ్‌లు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల



పినపాక ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏడుల్ల బయ్యారం ఎక్స్ రోడ్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి రైతు సంబరాలు కార్యక్రమం సందర్భంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతు బంధు పథకంలో రైతులందరికి వర్షాకాలం పంట వేసే ముందే ఎకరాకు 6000 రూపాయలను భరోసాగా అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఎన్నికల హామీలులో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి దిశగా కృషి చేస్తుందని అయన అన్నారు. మహిళలకు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. మారుమూల గ్రామాలకు సైతం విద్యా, వైద్యం అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి గంగిరెడ్డి వెంకటరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొమరం వెంకటేశ్వర్లు, భాషీర్ మండల నాయకులు పాల్గొన్నారు.

# మహత్తరమైన పథకాలు అమలుచేస్తున్న కాంగ్రెస్‌ప్రభుత్వం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24 :





రాష్ట్ర ప్రభుత్వం మహత్తరమైన పథకాలు అమలుచేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నిర్వహించిన రైతుభరోసా సంబరాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతుభరోసా పథకం కింద 9రోజుల్లో రూ.9వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వానికి రైతులపై ఉన్న అంకితభావానికి ఇదే నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం ఎనిమిదిన్నర లక్షల కోట్ల రూపాయల అప్పు భారాన్ని రాష్ట్రప్రభుత్వంపై మోపిందని అయినప్పటికీ కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులకు మేలుచేసేందుకు రైతుభీమా, రైతురుణమాఫీ, రైతుభరోసా, బోనస్ వంటి పథకాలను విజయవంతంగా అమలుచేసిందన్నారు. తొలుత రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కాటబోయిన నాగేశ్వరరావు, శివసైదులు, కూచిపూడి బాబు, కూరపాటి సౌజన్య, ప్రసాద్, గణేష్‌రెడ్డి, సుబ్బారెడ్డి, జీవరత్నం, కుంజా నాగేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గతరోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24 :

మణుగూరు మున్సిపాలిటీలోని శాంతినగర్ నందు రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీరోడ్లను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంఈవో స్వర్ణజ్యోతి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, కూచిపూడి బాబు, తరుణ్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

- ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

మణుగూరు మండలం కట్టుమల్లారం గ్రామంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని చేపట్టిందని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా ఇంటినిర్మాణాలు పూర్తిచేసుకోవాలన్నారు. పినపాక నియోజకవర్గంలో 3500ఇండ్లు మంజూరయ్యాయని, మరో 1000 ఇండ్లు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంఈవో స్వర్ణజ్యోతి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, కూచిపూడి బాబు, తరుణ్‌రెడ్డి, సతీష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24 :



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో 270మంది లబ్ధిదారులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మంగళవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తిచేసుకోవాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 4దఫాలుగా నిధులు మంజూరవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంఈవో స్వర్ణజ్యోతి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, కూచిపూడి బాబు, తరుణ్‌రెడ్డి, సతీష్, సౌజన్య, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

- సీపీఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24 :

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని 24వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని మణుగూరు మండల సీపీఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం మున్సిపాలిటీలో జరిగిన ఆపార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, మురికి కాల్వలు కంపుకొడుతున్నాయని, విద్యుత్‌లైట్లు వెలగడం లేదని, మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు ఉన్నారని, పూర్తిగా అభివృద్ధి మున్సిపాలిటీలో కుంటుపడిందన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, శ్రీను, సాంబయ్య, అంజి, సోమిరెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24 :

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బండారిగూడెం బ్రాంచి మేనేజర్ రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం బ్రాంచి మేనేజర్ మనోజ్, జానంపేట బ్రాంచి మేనేజర్ ప్రణీత్, టీడీపీ సెంటర్ బ్రాంచి మేనేజర్ యుగంధర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## హామీని అమలు చేస్తున్నాం: కాంగ్రెస్

ఇల్లందు అర్బన్, జూన్ 24, ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి సైదులు స్పష్టం చేశారు. 9 రోజుల్లో రూ. 9వేల కోట్లను రైతు భరోసా ద్వారా రైతుల అకౌంట్ లలో జమా చేయడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. ప్రతిపక్ష పార్టీలు వారి ఉనికిని కాపాడుకునేందుకు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం



సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్లపల్లి అనసూయ, మాజీ సర్పంచులు కల్తి పద్మ, పాయం స్వాతి, నాయకులు పడిదల నవీన్, తురక విజయ్, ప్రసన్న కుమార్, రుద్ర రామస్వామి, పూనెం మధు, గడదాసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజసింగ్ మృతి ఇఫ్టుకు తీరనిలోటు

ఇల్లందు అర్బన్, జూన్ 24 ప్రభాతవార్త:

ఇఫ్టు జాతీయ నాయకుడు రాజస్నిగ్ మృతి భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు) తీరనిలోటు నాయకులు ఆవేదన చేశారు. మంగళవారం ఉదయం పంజాబ్ రాష్ట్రంలో స్వగ్రామంలోని నివాసంలో అనారోగ్యం మృతిచెందినట్లువైపార్టీ బాధ్యతలు తెలిపారు.అయన మరణం పంజాబ్ రాష్ట్రంలోని సంఘటిత, సంఘటిత కార్మిక వర్గానికి,ఐఎఫ్టియు కి తీరనిలోటని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దిన్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఇల్లందు ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో కామ్రేడ్ రాజాసింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గంపై దాడి చేస్తున్న క్రమంలో విప్లవ కార్మిక సంఘం ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజాసింగ్ కు విప్లవ జోహార్లర్పిస్తూ ప్రగాఢ



సంతాపాన్ని,వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియపరుస్తూ అతని ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు డి. మోహన్ రావు,మోటర్ నాయకులు బాలు,రమేష్. విజయ్,మోరే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో రైతులకు రైతు భరోసా

ఇల్లందు టౌన్, జూన్ 24, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రైతు భరోసా నిధులను వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ అన్నారు. మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు పోదెం వీరయ్య ఆదేశాలు, ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, వారా రవి, మున్నా, నాగిరెడ్డి, యాకూబ్, స్వరూప, కమలమ్మ, మల్లేశ్వరి, కమల్ కోరి,



ఎనగంటి చిన్న శ్రీను, సాతెల్ల గిరి, మలిపెద్ది కమలాకర్, సలీం, మారెల్లి శ్యామ్, చేకూరి సత్యనారాయణ, సైదులు, మేకల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యటించిన 108 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్

కొత్తగూడెం, జూన్ 24 – ప్రభాతవార్త:

నూత్ననగా బాధ్యతలు స్వీకరించిన 108,102 సేవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ మంగళవారం జిల్లాలో పర్యటించారు. ఇందులో భాగంగా రామవరంలోని ఎంసీహెచ్ వైద్యశాలను సందర్శించారు. 108, 102 నూతనంగా ఆవిష్కరించబడిన నియోనేటల్ అంబులెన్స్ సేవలు అందులో ఉన్న పరికరాలు, మానిటర్, వెంటిలేటర్, సిరింజ్ పంపు, ఇంకుబేటర్ గురించి హాస్పటల్ సిబ్బందికి వివరించడం జరిగింది, ప్రసవానంతరం నవజాత శిశువుల్లో వచ్చే వివిధ అనారోగ్య సమస్యలను నివారించుటకు నవజాత శిశు సంరక్షణ కేంద్రం అంబులెన్స్ ని



(108) ,ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా అన్ని ప్రాథమిక కేంద్రాలలో ఈ ప్రోగ్రాంలో జిల్లా మానేజర్ ప్రణయ్ కుమార్ నియోనాటల్ సిబ్బంది చైతన్య, అనిల్ 108 మంది సిబ్బంది ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ అమలుచేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24 ః

ప్రతి గ్రామంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ అమలుచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధుల ప్రభలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్య పనులు మెరుగుపరచాలన్నారు. ప్రతి గ్రామంలో చెత్తను సమర్ధవంతంగా తొలగించాలన్నారు. ప్రతి కాల్వను శుభ్రం చేయాలని, నీటినిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి వనరుల పరిరక్షణ కోసం ఓహెచ్ఎస్ఆర్, వాటర్ట్యాంకుల శుభ్రతతో పాటు పైప్లైన్ల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. ప్రతి గ్రామంలో రహదారికి ఇరువైపులా ప్రభుత్వ కార్యాలయాల వద్ద పిచ్చిమొక్కలను తొలగించాలన్నారు. శానిటేషన్ వాహనాల వినియోగం సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీల్లో పూర్తిస్థాయిలో ప్రత్యేక శానిటేషన్డ్రైవ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇందుకు అవసరమైన అన్నిరకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పరిమితికి మించి వైద్యం చేయొద్దు: డిఎస్పి చంద్రబాను

ఇల్లందుటౌన్, జూన్ 24, ప్రభాతవార్త :



గ్రామీణ (ఆర్.ఎం.పి) వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయొద్దని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో గ్రామీణ వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ వైద్యులు రెండు రోజులు కంటే వైద్యం చేయవద్దన్నారు. గ్రామీణ వైద్యులు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి దోమతెరలు వాడే విధంగా చైతన్య పరచాలని కోరారు. జ్వరం, కడుపు నొప్పితో గ్రామీణ వైద్యుల వద్దకు వైద్యం కోసం వస్తే వైద్యం చేసినా అదుపులోకి రాకపోతే కాలం వెళ్లబుచ్చి పేషెంట్ కు సీరియస్ అయ్యేంతవరకు చూడవద్దన్నారు. తక్షణమే మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వైద్యశాలకు గానీ, ఆర్థిక స్తోమత ఉన్న వారైతే ప్రైవేటు వైద్యశాలలకు పంపాలన్నారు. వర్షాకాలంలో చేనులు, చేలకలలో నార్లు వేసి కలుపులు తీసే సమయంలో దోమలు కుట్టడం, ఇతర విష సర్పాలు వల్ల ఇబ్బందులు, డెంగూ, మలేరియా, ప్లేట్లెట్స్ పడిపోవడం తదితర బాధలతో ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున గ్రామీణ వైద్యులు స్వార్థం కోసం కాకుండా మెరుగైన వైద్యం అందించడానికి సహకరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో దోమతెరలు వాడే విధంగా అవగాహన కల్పించాలని, అర్హతకు మించిన వైద్యం చేయకుండా మీ అనుభవ రీత్యా వైద్యం అందించి మీ సేవలు కొనసాగించాలని కోరారు. అర్హతకు మించిన వైద్యం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు ఎస్ఐలు సూర్య, హసీనా పఠాన్, స్టేషన్ సిబ్బంది, ఇల్లందు మండల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిక కావద్దు.. భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు



ఇల్లందుటౌన్, జూన్ 24, ప్రభాతవార్త:

మత్తుపదార్థాలకు బానిస అయ్యి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఇల్లందు ఎస్ఐ సూర్య విద్యార్థులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని జెబిఎస్ ప్రభుత్వ పాఠశాలలో మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు, గంజాయికి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సులు ఈనెల 21 నుంచి 26వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిదంగా మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సంబరాలను ఖండిరచిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, జూన్ 24 ప్రభాతవార్త:

నాలుగు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ రైతు పండగ పేరుతో సంబరాలు చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు ఖండిరచారు. మంగళవారం దమ్మపేటలో మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు పండుగ సంబరాలు ఎందుకని, రైతు భరోసా నాలుగు విడతలు ఎగ్గొట్టినందుకా లేక కేసీఆర్ కంటే ఎక్కువ ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలకు కుదించి అది కూడా ఇవ్వనందుకా అని అన్నారు. రూ.2 లక్షలు రుణమాఫీ అని చెప్పి అరకొర చేసి ఎగ్గొట్టినందుకా? ఏ కారణం చేత రైతు మరణించినా ఆ కుటుంబానికి ధీమాగా ఉండాలని రూ.5 లక్షల సాయం అందించే రైతుబీమా రాకుండా చేసినందుకా, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దాదాపు 550 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా, వానాకాలం పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ బకాయిలు ఎగ్గొట్టినందుకా? యాసంగి పంటకు క్వింటాలుకు రూ.500 అసలు బోనస్ ఇవ్వనందుకా అని ప్రశ్నించారు. కల్లాలకు వచ్చిన ధాన్యం నెలల తరబడి కొనకుండా కండ్ల ముందు అకాల వర్షాల పాలయ్యేలా చేసి రైతులను కన్నీళ్లు పెట్టించినందుకా, కల్లాల్లో ధాన్యం ఉండగానే వాటిని కొనకుండా కొనుగోలు కేంద్రాలు ఎత్తేసినందుకా, పదేళ్ల కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసం నింపుకుని ఆత్మస్థైర్యంతో ఉన్న రైతులను కేవలం 18 నెలల పాలనతో నిండా ముంచి, వ్యవసాయం నడ్డి విరిచినందుకా అని అన్నారు. ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ లాగా ఒక్క పథకం అయినా ప్రవేశపెట్టారా అని ప్రశ్నించారు. 1.50కోట్ల ఎకరాలకు నాలుగు విడతల్లో ఎకరాకు రూ.30 వేల చొప్పున ఈ ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిందని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు అన్న భయంతో రైతు భరోసా వేస్తున్నారా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఒక్కరు కూడా ఓటు వేయడానికి సిద్ధంగా లేరు అని అన్నారు.

## పేటలో రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమం

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జారె**



అశ్వారావుపేట రూరల్, జూన్ 24 ప్రభాతవార్త:

రైతు భరోసా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం అశ్వారావుపేట రైతు వేదిక నందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల తో ముఖా ముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోయకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్, జిల్లా వ్యవసాయ అధికారి వి బాబూరావు హాజరయ్యారు. జిల్లా లో ఇప్పటి వరకు 1,76,236 మంది రైతులకు రూ.305.09 కోట్లు అలాగే అశ్వారావుపేట నియోజకవర్గ రైతులకు 45,058 రైతులకు రూ.81.39 కోట్లు మేర జమ చేయటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బయోచార్ తయారీ, అజోల్లా పెంపకం, మునగ సాగుపై అవగాహన కల్పించారు. రైతువేదిక ప్రాంగణంలో కలెక్టర్, ఎమ్మెల్యే జారె ఆదినారాయణకలిసి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి కిషోర్, మున్సిపల్ కమీషనర్ సుజాత, అశ్వారావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి రవికుమార్, తహశీల్దార్ రామకృష్ణ, టెక్నికల్ వ్యవసాయ అధికారి సాయి నారాయణ, మండల వ్యవసాయ అధికారి శివ రామ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు, సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, మొగళ్ళపు చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్‌టైప్ మొక్కలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- కొక్కెరపాటి పుల్లయ్య**

దమ్మపేట, జూన్ 24 ప్రభాతవార్త:



హాఫ్ టైప్, వంధ్యత్వం, గొడ్డుబోతు, పామాయిల్ మొక్కలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో మండల కమిటీ సభ్యులు పిల్లి నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుల్లయ్య మాట్లాడుతూ హాఫ్‌టైప్ మొక్కలతో నష్టపోయిన రైతులను ఆయిల్‌ఫెడ్, హార్టికల్చర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నకిలీ మొక్కలతో నష్టపోయిన రైతుల పొలాలకు శాస్త్రవేత్తలను పంపి జన్యు లోపంతో కాపు కాయని చెట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. పామాయిల్ మొక్కలు పెంచే నర్సరీలలో పరిశోధన చేయించి జరిగిన అవినీతిని పరిశోధించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. పామాయిల్ ఫ్యాక్టరీలలో జరిగే అవినీతిపైన దర్యాప్తు జరిపించాలని కోరారు. అదే విధంగా ఉపాధి హామీ పథకంలో కూలీల బకాయిలను వెంటనే చెల్లించాలని, భూమిలేని కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు వాగ్దానం చేసిన ప్రకారం ఎటువంటి కొర్రీలు పెట్టకుండా డబ్బులు చెల్లించాలని, వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో ఎరువులు పరుగు మందులు విత్తనాలు సబ్సిడీపై రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిట్టల అర్జున్‌రావు, మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి కేశవరావు, ఆఠోతు చెన్నకేశవులు, కొలికిపోగు శ్రీనివాసరావు, కొప్పుల శ్రీనివాసరావు, రావుల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన

**- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

దమ్మపేట, జూన్ 24 ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం దమ్మపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రూ.3,44కోట్ల వ్యయంతో నిర్మితమైన సీసీ రోడ్లు, పాఠశాలల ప్రహరీ గోడలు, త్రాగునీటి నూతన బోరు మోటార్లు, పైప్ లైనెన్లు, హ్యాండ్ పంపులు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు అందించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్దే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రాథమిక సౌకర్యాలు ప్రజల ఇంటి ముంగిటికి చేర్చడానికి విశేషంగా కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. రోజోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలకు మంచి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ పర్యటనలో భాగంగా మార్గ మధ్యలో వరి నాట్లు వేస్తున్న కూలీలను చూసి ఆగి వారితో కలిసి వరి నాట్లు వేసి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. నాచారం గ్రామంలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందించారు. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి నేనుసైతం చేయూత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మంచినీటి సౌకర్యార్థం కూలింగ్ వాటర్ క్యాన్‌లు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో వాసం రాణి, సోయం ప్రసాద్, మండల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నాచారంలో ఉచిత కంటి వైద్య శిబిరం

దమ్మపేట, జూన్ 24 ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాచారం గ్రామంలో దమ్మపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు అధ్యక్షతన సభ్యులు ఎల్లిన రాఘవరావు, యర్రగొర్ల రాధాకృష్ణల నిర్వహణలో వైరా లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ శిబిరంలో 133 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 31 మందికి కంటి ఆపరేషన్‌లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాసూరి వేణుగోపాలరావు, పసుమర్తి ముక్తేశ్వరరావు, కక్కిరాల రమేష్, వెంకటేశ్వరరావు, రూప్ సింగ్, చామర్తి గోపిశాస్త్రి, పసుమర్తి రామభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- వైద్యాధికారి డాక్టర్ దివాకర్**

దమ్మపేట, జూన్ 24 ప్రభాతవార్త:



ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దివాకర్ పేర్కొన్నారు. మంగళవారం పిహెచ్‌సి పరిధిలో గ్రామాల్లో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాలలో దోమలు పేరుకుపోయే నీటి నిల్వలను పరిశీలించి వాటిని తొలగించారు. ఇంటింటి ఫీవర్ సర్వే చేశారు. దోమల వలన వచ్చు డెంగ్యూ, మలేరియాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైద్యులు వివరించారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే పిహెచ్‌సికి రావాలని తెలిపారు. జమేదారు బంజరలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## దొంతికుంట పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇఓ ప్రసాదరావు

అశ్వారావుపేట టౌన్, జూన్ 24 ప్రభాతవార్త:



మండల విద్యాధికారి ప్రసాదరావు మంగళవారం స్థానిక దొంతికుంట ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ప్రార్థనా సమయానికే పాఠశాలకు చేరుకొని ప్రార్థన జరిగే విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించాలని అన్నారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను, హాజరును రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, మాదకద్రవ్యాల వాడకాన్ని అరికడదాం: ఏసిపి రెహమాన్

వైరా, జూన్ 24, ప్రభాతవార్త:




సమాజంలో విచ్చలవిడిగా వాడుతున్న మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడానికి మనమంతా కృషి చేయాలని వైరా ఏసిపి రెహమాన్ కోరారు. మంగళవారం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్.నవీనజ్యోతి అధ్యక్షతన జరిగిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సమావేశంలో ముఖ్య అతిధిగా మాట్లాడుతూ చాలామంది మంచి విద్యార్థులు చెడు వ్యసనాలు బట్టి తెలిసి తెలియని వయసులో స్నేహితుల ప్రోత్సాలంతో గంజాయి,డ్రగ్స్, జరద, పాన్ పరాగ్ మొదలైన వాటికి అలవాటు పడుతున్నారని దీనివలన అనారోగ్య సమస్యలు వస్తాయని, క్రమంగా లివర్, గుండె చెడిపోతుందని, మానసిక అశాంతికి గురవుతారని, కుటుంబంలో కూడా అనేక రకాల దుష్పరిణామాలు సంభవిస్తాయని సమాజంలో అశాంతికి కారణమవుతాయని, దీనివలన సమాజంలో హింస కార్యక్రమాలు కారణమవుతాయని తెలిపారు. 1098 ఫోన్ చేసి సమాచారం అందించాలిసిందిగా కోరారు. ఈ సమాచారాన్ని ఎవరికి తెలియకుండా ఉంచుతామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి.రామారావు, ఎన్ఎస్ఎస్పిఓ బండి ఈశ్వర్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో ముమ్మరంగా యాక్షన్‌ప్లాన్

వైరా,జూన్24,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీలో 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మంగళవారం 2,4,8 వార్డుల్లో శానిటేషన్ పనులు నిర్వహించారు. మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు వార్డుల్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. వార్డుల్లో డ్రైనేజీలు శుభ్రత, పిచ్చి మొక్కల తొలగింపు, డ్రైనేజీల సిల్ట్ తొలగింపుతో పాటు నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో యాంటీ లార్వా స్ప్రే చేశారు. అదేవిధంగా రెండు, నాలుగు, ఎనిమిది వార్డుల్లో ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి బ్లీచింగ్‌తో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ చింతా వేణు మాట్లాడుతూ మున్సిపాలిటీలో 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని రోజువారీగా వార్డులను ఎంపిక చేసుకొని పనులు నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ వేణు తెలిపారు.

## తమ్మినేని చేతుల మీదుగా దొరికిన సెల్ ఫోన్ అందజేత

**- నిజాయితీ చాటుకున్న సిపిఐ(ఎం) మండలం కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు**

కొణిజర్ల జూన్ 24 ప్రభాతవార్త:




గత జూన్ 19వ తేదీ రాత్రి 10:30 గంటల సమయంలో సిపిఐ(ఎం) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు చిన్నమునగాల గ్రామం నుండి ఖమ్మం వెళ్తుండగా చిన్నగోపతి గ్రామం దాటిన తర్వాత రోడ్డుపై పడి ఉన్న కొత్త సెల్ ఫోన్ దొరికింది. ఫోన్ నెంబర్ల ఆధారంగా ఫోను ఎవరిదో కనుగొనగా అమ్మపాలెం గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ అనే వ్యక్తిదని తెలియగా చెరుకుమల్లి కుటుంబరావు వారితో ఫోన్లో మాట్లాడి వారికి సమాచారం ఇచ్చినారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) వైరా పట్టణం, కొణిజర్ల మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్న వైరాలోని మిట్టపల్లి ఫంక్షన్ హాల్ కు రమ్మని సమాచారం ఇచ్చారు. రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభానికి విచ్చేసిన సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం చేతుల మీదుగా సెల్ ఫోన్ అందజేశారు. దొరికిన సెల్ ఫోన్ అందజేసి నిజాయితీ చాటుకున్న సిపిఐ(ఎం) కొణిజర్ల మండలం కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావును పార్టీ శ్రేణులు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ వెంకటేశ్వర్లు, కొప్పుల కృష్ణయ్య, మచ్చా మణి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో కోలాహాలంగా రైతు భరోసా సంబరాలు

**- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**- టపాసులు కాల్చి సందడి చేసిన అన్నదాతలు**

**- రైతులకు శుభాకాంక్షలు తెలిపిన ఏవో తారా దేవి**

కామేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త :



కామేపల్లి రైతు వేదికలో మంగళవారం రైతు భరోసా సంబరాలను కోలాహలంగా పండుగ వాతావరణంలో రైతులు,రైతు ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వ హించారు.కేవలం తొమ్మిది రోజుల్లోనే ప్రజా పాలన ప్రభుత్వం రూ.9వేల కోట్లను రైతు భరోసా ద్వారా చెల్లించి నందుకు ఆనందోత్సవంతో పండుగ నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,స్థాని క ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. టపాసులు కాల్చి సందడి చేశారు.సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా పై నిర్వహించి న ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు భారీగా పాల్గొన్నారు.రైతులకు రైతు భరోసా పొంది ఆనందోత్సవం తో సంబరాలలో పాల్గొన్న రైతన్నలకు ఏవో బి.తారా దేవి, ఏఈవోలు బి.శ్రీ కన్య,రవికు మార్ ఈ సందర్భంగా శుభా కాంక్షలు తెలిపారు.మండల కాంగ్రెస్,గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కూడా రైతు పండుగను ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,మాజీ ఎం పీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, మాలోత్ ప్రేమ్ కుమార్, వరికొల్లు సైదులు,నల్లమోతు వెంకట నరసయ్య, వల్లభనేని అశోక్, చల్ల మల్లయ్య,జక్కం పూడి వెంకటేశ్వర్లు, అజ్మీర రామదాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, కుర్ర రాములు , భూక్య సుమన్ నాయక్, బండి నరసింహారావు, భూక్య సీతారాములు,దీవెల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు ఆయా పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మండల కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు కండువ కప్పి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు.

## గిరిజనుల స్థితిగతులను మెరుగు పరిచేందుకే అభియాన్ పథకం

**- సమస్యలు తెలుసుకుని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక**

**- ఎంపీడీవో జి.సురేందర్**

కారేపల్లి జూన్ 24 ప్రభాతవార్త :



గిరిజనుల స్థితిగతులను మెరుగుపరుచుకునేందుకు పథకం నిర్వహిస్తున్నామని సమస్యలు తెలుసుకుని కేంద్రానికి నివేదిక ఇస్తామని ఎంపీడీవో జి సురేందర్ అన్నారు. జిల్లా కలెక్టర్ గణదేశానుసారం సింగరేణి మండలం జమాల్లపల్లి గ్రామము లో కేంద్ర ప్రభుత్వము ధర్తీ అభిజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకము మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరాలు నమోదు చేయుట సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ పథకం కింద సింగరేణి మండలంలో ఈ పథకము ఈనెల 15వ తేదీ నుండి నుండి30వ తేదీ వరకు వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద గిరిజన తండాలలో గ్రామాలలో వారికి కావలసిన కనీస సదుపాయాలు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భవ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, విద్యుత్ సౌకర్యం ఉందా లేదా అందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు ఉన్నాయా లేవా గ్యాస్ వంటి తదితర అంశాలను సర్వే ద్వారా తెలుసుకొని అట్టి సర్వేను కేంద్ర ప్రభుత్వం లకు పంపించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సంబంధించిన శాఖల ద్వారా వారికి కావలసిన కార్డులు వారి గ్రామములో నే అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమమునకు సురేందర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శి వై సురేష్ తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఇరాన్‌పై అమెరికా దాడులను ఖండించండి

తల్లాడ, జూన్ 24, ప్రభాతవార్త



ఇరాన్‌పై అమెరికా దాడులను ఖండించాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ కోరారు. మంగళవారం స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో జాజిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సిపిఎం డివిజన్ కార్యదర్శివర్గ సమావేశంలో మాదినేని మాట్లాడుతూ ఇరాన్‌పై సామ్రాజ్యవాద అమెరికా చేసిన బాంబు దాడులను ఖండించాలని అన్నారు. ఇరాన్ అణు ఆయుధాలను తయారుచేస్తుందనడానికి ఎట్టి ఆధారాలు లేవని, అంతర్జాతీయ శక్తి సంస్థ అమెరికా ఇంటెలిజెన్సీ సంస్థ వెల్లడించిందని, అయినా అణు ఆయుధాలు తయారుచేస్తున్న నెపంతో ఇరాన్‌పై దాడికి పూనుకోవడం ఉద్రిక్తను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్న అమెరికా ఆగడాలను తీవ్రంగా ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, చలమాల విఠల్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, కొలికపోగు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో ఘనంగా రైతు భరోసా సంబరాలు

తల్లాడ, జూన్ 24, ప్రభాతవార్త



తల్లాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖా అధికారి ఎండి. తాజుద్దీన్ తల్లాడ, మల్లారం, కుర్నవల్లి గ్రామాల్లో రైతు వేదికల్లో సంబరాలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తల్లాడలో ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, మల్లారంలో తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, కుర్నవల్లిలో ఏఓ తాజుద్దీన్‌లు పర్యవేక్షించారు. మూడు చోట్ల కూడా ముఖ్యమంత్రి, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. దాదాపు మూడు గ్రామాల్లో రైతులు పెద్ద సంఖ్యలోనే హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం, మంత్రుల ప్రసంగాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, ఏఈఓ సాయి, నరేష్, త్రివేణి, నాయకులు ఎర్రి కృష్ణారావు, కటికి కిరణ్, గోవిందు శ్రీను, భుక్యా అంజయ్య, పూనాటి పిచ్చయ్య, పూనాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# 70 లక్షల రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్లు జమ...

**- రైతు వేదికల్లో సీఎం, తుమ్మల, చిత్రపటాలకు పాలాభిషేకాలతో రైతులు సంబరాలు...**

**- హాజరైన డాక్టర్ మట్ట..**

*సత్తుపల్లి జూన్ 24 ప్రభాతవార్త :*



దేశ చరిత్రలో రైతన్నలకు ఏ ప్రభుత్వాలు చేయలేనటు వంటిది ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 70 లక్షల మంది రైతులకు తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేసిచరిత్రలో ప్రభుత్వం నిలిచిపోయిందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లో 15 రైతు వేదికల్లో మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్, ఆధ్వర్యంలో కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్, సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి ల సమక్షంలో పెద్ద ఎత్తున రైతులు హాజరు కాగా రైతు సంబరాలు జరుపుకున్నారు. రైతు వేదికల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. అనంతరం రైతులు అధికారులు పార్టీ నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నేరుగా రైతులు ఖాతాలోకి జమ చేసి దేశ చరిత్రలో ఇందిరమ్మ పాలన నిలిచిపోయిందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన రైతు వేదికలలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్లో ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు హామీలు అమలు చేయడమే కాకుండా, రాష్ట్రంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ రైతన్నలకు కింటా ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. మండలంలో కాకర్ల పల్లి, కొత్తూరు,సదాశివుని పాలెం, రైతు వేదికలలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, తహసిల్దార్ పున్నం సత్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు, ఏవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ డీఈ రాములు, ఏఈ కావ్య, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వరరావు, కిలారు వెంకటేశ్వరావు, దూదిపాల రాంబాబు, ఎండి కమల్ పాషా, వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ నాయకులు, అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన అర్షియా

**- హ్యాట్రిక్ చేసిన విశ్వశాంతి**

*సత్తుపల్లి జూన్ 24 ప్రభాతవార్త :*

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం( రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం) ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థిని ఎండి. అర్షియా సీట్ సాధించింది. ఈ సందర్భంగా సోమవారం విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి అర్షియాతో పాటు ఆమె తల్లి రాబియాను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అర్షియా మాట్లాడుతూ... ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తాను 569 మార్కులు సాధించినట్లు తెలిపారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... తమ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు గత



మూడు సంవత్సరాలుగా వరుసగా ట్రిపుల్ ఐటి సీట్లు సాధించడం ద్వారా హ్యాట్రిక్ చేశారని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం అర్షియ ,గత సంవత్సరం బిందు హాసిని , అంతకుముందు సంవత్సరం సాదియా ట్రిపుల్ లో సీటు సాధించడం జరిగిందన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన

*పెనుబల్లి, జూన్ 24, ప్రభాతవార్త:*

వి యం బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మాదక ద్రవ్యాల వినియోగం పై విద్యార్థులకు పోలీస్ శాఖ వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగముత్తులింగం పాల్గొని స్లో గన్స్ కాంపిటీషన్స్ నందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



# దేశాల మధ్య చిచ్చుపెడుతున్న అమెరికా

**- యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతి నెలకొల్పాలి**

**- వామపక్షాల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో నిరసన**

*కొత్తగూడెం, జూన్ 24 - ప్రభాతవార్త:*

పశ్చిమాసియాపై సామ్రాజ్యవాద ఆధిపత్యం చెలాయించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దేశాల మధ్య చిచ్చుపెడుతూ యుద్ధాలను ప్రోత్సహిస్తున్నాడని వామపక్ష పార్టీల జిల్లా నేతలు ఆరోపించారు. అఖిలభారత వామపక్ష పార్టీల దేశవ్యాపిత నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం నుంచి సిపిఎం కార్యాలయం మీదుగా బస్టాండు సెంటరు వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఇరాన్ దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి అమెరికా ప్రోత్సహించడమే కాకుండా ఆ దేశంపై స్వయంగా బాంబుదాడులకు పూనుకుందని ఇది అంతర్జాతీయ చట్టాలను భేఖాతరు చేస్తూ ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేవిధంగా అమెరికా పోకడలు ఉన్నాయన్నారు.




తక్షణమే యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని, ప్రపంచదేశాలపై అమెరికా కర్రపెత్తనాన్ని కండించాలని నాయకులు పిలుపునిచ్చారు. అమెరికా తీరుపై ప్రధాని మోడీ నోరుమెదపకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని, అమెరికాతో చేయికలిపి యుద్ధాలను మోడీ ప్రోత్సహిస్తున్నాడా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, నేరెళ్ల రమేష్, బోయిన విజయకుమార్, పి సత్యనారాయణాచారి, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, మూడ్ గణేష్, షాహీన్, షమీమ్, శాంతి, సిపిఎం జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, లక్ష్మి, సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ జాటోతు కృష్ణ, ఉమర్, గౌని నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.




# స్వయం సహాయక సంఘాల బ్యాంకు రుణాలపై కమిషనర్ సమీక్ష....

*సత్తుపల్లి జూన్ 24 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మున్సిపాలిటీలోని వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె నరసింహ ఆధ్వర్యంలో మెప్మా సిబ్బంది వార్డు రిసోర్స్ పర్సన్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఈ దిగువ తెలిపిన అంశాలపై చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ రుణాలు 62 స్వయం సహాయ సంఘాలకు 10 కోట్ల 56 లక్షలు లక్ష్యంగాను నేటికీ 24 సంఘాలకు మూడు కోట్ల 86 లక్షల రూపాయలు మంజూరు చేయటం జరిగింది. కొత్తగా ఐదు సంఘాలు 50 మంది సభ్యులు లక్ష్యం గాను, ఇప్పుడు వరకు మూడు సంఘాల 30 మంది ని గుర్తించడం జరిగింది. వీధి వ్యాపారుల 22 సంఘాలు ఏర్పాటు లక్ష్యం గాను నేటికీ నాలుగు సంఘాలను గుర్తించి బ్యాంకుకు సమర్పించడం జరిగింది మరో ఆరు సంఘాలు ఏర్పాటుకు సభ్యులు గుర్తించటం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం కొరకు ఆరు వార్డులలో అవగాహన కల్పించడం జరిగిందని కమీషనర్ నరసింహ వివరించారు. పైన చర్చించిన అంశాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కమిషనర్ నరసింహ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. సమావేశంలో మెప్మా సీఈఓ లు 23 వార్డుల రిసోర్స్ పర్సన్స్ హాజరైన వారిలో ఉన్నారు.

# పెనుబల్లి మండలంలో ఘనంగా రైతు భరోసా సంబరాలు

*పెనుబల్లి, జూన్ 24, ప్రభాతవార్త:*



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులను గత సోమవారం నుంచి రైతుల అకౌంట్ లో జమ చేయటం జరుగుతన్న నేపథ్యంలో మంగళవారం పెనుబల్లి మండలం, ఏరుగట్ల గ్రామం లో గల రైతు వేదిక వద్ద సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. మట్టా దయానందికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు లకు పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీముల్లా ఆధ్వర్యంలో ఏరుగట్ల, రామచంద్రపురం గ్రామ రైతులు అందరు కలిసి హర్షం వ్యక్తం చేస్తూ వారికి పాలాభిషేకం చేసి సంతోషం లో స్వీట్ పంచుకున్నారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల రైతులు సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కి, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో రెండు గ్రామాల రైతులు, మహిళలు పాల్గొన్నారు. అలాగే మండలం లోని అన్ని రైతు వేదికల్లో రైతు భరోసా సంబరాలు జరిగాయి.

# సామాజిక సేవలు విస్తృతంగా చేపడుతున్న వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

**- వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లిపుల్ దొంతు పాండురంగయ్య, సూరిశెట్టి నరసింహమూర్తి వెల్లడి**

నేలకొండపల్లి జూన్ 24 ప్రభాతవార్త :





సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న వాసవి క్లబ్స్ సేవలు అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లిపుల్ దొంతు పాండురంగయ్య , సూరిశెట్టి నరసింహమూర్తి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణ నందు వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి, కపుల్స్ నేలకొండపల్లి, వనిత భక్త రామదాసు నేలకొండపల్లి, 20 20 నేలకొండపల్లి , 20 23 నెలకొండపల్లి, కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం ఆల్ క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ కొత్త లక్ష్మీకాంతమ్మ, వీరరాఘవులు దంపతుల జ్ఞాపకార్థం రెండు సిమెంటు బల్లలు , కొత్త కొత్తూరు లోని ఆంజనేయ స్వామి దేవాలయానికి వారి కుటుంబ సభ్యులు వితరణగా అందజేశారు. భక్తుల సౌకర్యార్థం నేలకొండపల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి స్వర్గీయ కొత్త యోగానంద రావు, రూపవతి దంపతుల జ్ఞాపకార్థం రెండు సిమెంటు బల్లలు, స్వర్గీయ కొత్త సుశీల, జనార్దన్ రావు దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రెండు సిమెంటు బల్లలు స్థానిక శ్రీవేంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ కనమర్లపూడి రమేష్ , అర్చకులు టి.మధుసూదనచార్యుల కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కనమర్లపూడి రమేష్ కు వాసవి క్లబ్ ప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే రైతులకు అవసరమైన పనిముట్లు పరికరాలను వాసవి క్లబ్ ప్రతినిధులు అందజేసి సన్మానించారు. షుగర్ టెస్టులు, ఆర్మీలో పనిచేసి రిటైర్ అయిన వారికి సాంప్రదాయ పద్ధతిలో బట్టలు పెట్టి సన్మానం చేశారు. వర్షాకాలం చెప్పులు కొట్టుకునే వృత్తిదారులకు అవసరమైన గొడుగులను, పనిముట్ల కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ధారా నరసింహారావు ,దారా మల్లికార్జునరావు, రీజియన్ చైర్మన్స్ కొత్త రమేష్, తెల్లాకుల అశోక్ , జోన్ చైర్మన్స్ దోసపాటి ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మి, గిరిజారాణి, వాసవి క్లబ్ అధ్యక్షులు, డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, మెల్లచెరువు సర్వేశ్వరరావు, బోనగిరి రామ శేషయ్య, కొత్త శారదాదేవి, కొత్త కిరణ్, కొత్త నవ్య, డిస్ట్రిక్ ఆఫీసర్స్, దోసపాటి చంద్రశేఖర్, తెల్లాకుల జయశ్రీ, కొత్త కరుణ, షరాబు పవన్, కురివేళ్ళ స్వాతి , బోనగిరి యుగంధర్ , క్లబ్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. ఇంతటి చక్కటి సేవా కార్యక్రమాలు చేసిన లీడర్లను, ఆఫీసర్స్ ను ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరావు, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**- జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సిహెచ్.రమణ వెల్లడి**

నేలకొండపల్లి జూన్ 24 ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సిహెచ్ రమణ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని భైరవునిపల్లి, నేలకొండపల్లి గ్రామాలలో నిర్వహించిన స్టాఫ్ డయేరియా, మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిహెచ్ రమణ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లల్లో జరిగే మరణాల్లో ఎక్కువగా డయేరియా వలన జరుగుతున్నాయని, దీనిని నివారించడానికి జోడి నెంబర్ వన్ అంటే ఓ.ఆర్.ఎస్, జింక్ ఓ.ఆర్.ఎస్ రక్షణకు, జింక్ శక్తికి ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. అలాగే మిషన్ ఇంద్రధనస్సు, టీకా కార్యక్రమాలను కూడా ఆయన పరిశీలించారు. టీకాల ప్రాముఖ్యతను ఆయన వివరించి చెప్పారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఆయన రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఇ.ఓ వీరన్న, సిస్టర్స్ వై.రాణి, టి.స్వాతి, ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, తిరుపతమ్మ, సుభద్ర, సునీత తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం..

**- ఎన్నికల హామీలను అమలు చేస్తున్నసీఎం రేవంత్ రెడ్డి...**

**- రైతు భరోసా పేరుతో 9 రోజుల్లో రు 9వేల కోట్లు రైతులకు అందించిన ఘనత కాంగ్రెస్ దే**

**- రైతులతో కలిసి రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న కోనేరు..**

చుంచుపల్లి, జూన్ 24 – ప్రభాతవార్త:



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చేపట్టిన రైతు భరోసా 9 రోజుల 9000 కోట్లు విజయవంతంగా పంపిణీ పూర్తి చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మంగళవారంచుంచుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామవరంలోని చుంచుపల్లి మండలం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనేరు చిన్ని మాట్లాడుతూ.... ఎన్నికల హామీలో భాగంగా ప్రజా ప్రభుత్వంలో ఎకరానికి 6000 చొప్పున రైతు భరోసా పై ఇచ్చిన హామీని నిర్వహించిన సందర్భంగా రైతు వేదిక నందు రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేసి రైతులకు సీట్లు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే 200 యూనిట్ల ఫ్రీ కరెంటు,500 కి గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్ సర్వీసు అందించడం జరిగిందని గుర్తు చేశారు.ఇదే కాకుండా పేదవాడికి సొంత ఇంటి కళా నెరవేర్చటం,ఫీడి వర్గీకరణ,రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇస్తామని తెలిపారు. రైతు శ్రేయస్సు ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని ) పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్రంలోని రైతాంగానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష మంగళవారం మండల పరిధిలోని జరిగిన రైతు ఉత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ఆనందోత్సాహాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా తొమ్మిది రోజుల్లోరు 9వేల కోట్లు విజయవంతంగా రైతుల ఖాతాలో వేయడం జరిగిందని, రైతు రుణమాఫీ ని కూడా లక్షలాది మంది చిన్న సన్న కారు రైతులతో సహా రెండు లక్షలు అప్పు ఉన్న రైతాంగానికి చేసిన ఘనత కూడా వాడిదేనన్నారు. రాష్ట్రంలో రైతాంగం సంతృప్తిగా ఉన్న విషయాన్ని తట్టుకోలేక బి ఆర్ఎస్ పార్టీ నాయకులు గగ్గోలు పెడుతూ ప్రజా ప్రభుత్వం పై అసంబద్ధమైన ఆరోపణలు చేస్తున్నారని, అది సరైనది కాదన్నారు. చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, చుంచుపల్లి మండల సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ముగితే కరుణాకర్,మాజీ సర్పంచ్ మాలోత్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోదాస్ కనకరాజు, అచ్చ నాగరాజు, మన్న వెంకటేశ్వర్లు,కుల్చుత్ కిషన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవి రాంబాబు,కోనేరు నాగేశ్వరావు, భగవత్ సింగ్,మాజీ కౌన్సిలర్ మసూద్,రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మాదకద్రవ్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- కూసుమంచి సీఐ టీ.సంజయ్ వెల్లడి**

నేలకొండపల్లి జూన్ 24 ప్రభాతవార్త :



మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కూసుమంచి సీఐ టీ సంజయ్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథి కూసుమంచి సిఐ టి.సంజయ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన చెప్పారు. ధూమపానం, మద్యపానంతో సరదాగా మొదలై అలవాటు క్రమంగా మాదకద్రవ్యాలు దాకా విస్తరిస్తుందని ఆయన చెప్పారు. మాదకద్రవ్యాల అలవాటు సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే. శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం రామయ్య, వెంకన్న, గోపాలకృష్ణ, అరుణ, ప్రమోద్ కుమార్ ,భాస్కరరావు, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవుల ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి

**- నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి**

నేలకొండపల్లి, జూన్ 24 ప్రభాతవార్త :



అమరవీరుల ఆశయాల సాధన కోసం సిపిఎం శ్రేణులు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం బోదులబండ గ్రామం నందు వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కట్టెకోల పెద్ద కోదండం 32వ వర్ధంతి సభ సిపిఎం పార్టీ నాయకులు కే. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. అమరజీవి కట్టెకోల పెద్ద కోదండం స్థూపం వద్ద చిత్రపటం కు పలువురు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి కె.వి. రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని ఆయన విమర్శించారు. పాలక ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన చెప్పారు. అమరజీవి కట్టెకోల పెద్ద కోదండం పోరాట స్ఫూర్తితో పార్టీ శ్రేణులు పని చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, కే.సీతారాములు, చింతలపాటి భాస్కర్, చిన్ని కృష్ణ, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు జగదీష్ ,గుండు వీరభద్రం, అనంత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతు వెన్నువిరిచిన భూసేకరణ

**సీతారామాలిఫ్ట్‌పై ఎస్‌టి కమిషన్ కన్నెర్ర**

**పరిహారం ఎందుకివ్వలేదో చెప్పాలని హుకుం**

**30రోజుల్లో జవాబివ్వాలని కలెక్టర్‌కి ఆదేశం**

**రూ.6కోట్లకు పైగా బకాయిలు**

**ఐదేళ్ళుగా అవస్థలు పడుతున్న బాధితులు**


**పిల్ల కాలువలకు భూములివ్వమని గిరిజనుల తీర్మానం**

**ఇదంతా కాంట్రాక్టర్ కోసమేనంటూ నిలదీత**

**అభాసుపాలవుతున్న ప్రతిష్ఠాత్మక ఎత్తిపోతల**

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్న సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ ప్రక్రియ పదిమందిలో నవ్వులపాలవుతున్నది. అశ్వారావుపేట..దమ్మపేట మండలాల్లో కాలువల నిర్మాణానికని 2019 లో మొదలైన యజ్ఞం ఇప్పటికీ ఓ కొలిక్కిరాకపోగా సమస్య మరింత జఠిలమైకూర్చున్నది. ఏమాటకామాట చెప్పాలంటే నిజానికి దాదాపు 60శాతం మందికి పరిహారం అందినప్పటికీ.,తత్తిమా 40శాతం మంది రైతులకు సర్కార్ నెత్తిన మన్నుపోయడంతో బాధితులు గడచిన ఐదేళ్ళుగా అష్టకష్టాలు పడుతున్నారు. అవార్డ్ డిక్లేర్ చేసేసి, ఆ భూవిస్తీర్ణాన్ని రెవెన్యూ రికార్డులనుంచి తొలగించి పారేశారు గానీ ఆ విస్తీర్ణపు బాపతు పైకాన్ని ఇప్పటిదాకా ముట్టజెప్పకుండా అధికారులు పాపం మూటగట్టుకున్నారు. ఎప్పటికప్పుడు టోకెన్


राष्ट्रीय अनुसूचित जनजाति आयोग
National Commission for Scheduled Tribes
(A Constitutional body exercising powers of a Civil Court under Article 338A of the Constitution of India)
NOTICE

Date : 30/05/2025

The Collector & District Magistrate
Bhadradri Kothagudem District

Sub: Non-payment of compensation for land acquired from ST farmers for Seetarama Lift Irrigation Project – a representation dated 28.3.2025 of Shri Kursam Chinna Raju and others, ST Farmers of Jaggaram Village, District Bhadradri Kothagudem, Telangana

Whereas a Petition has been received by National Commission for Scheduled Tribes from Rajeswara Rao dated 28/03/2025 as enclosed and the Commission has decided to investigate/inquire into the matter in pursuance of the powers conferred upon it under Article 338A of the Constitution of India. You are hereby requested to submit the facts and information on the action taken on the said allegations/matters to the Commission within 30 day(s) of receipt of this notice either by post or in person or by any other means of communication.

Please take notice that in case the Commission does not receive reply from you within the stipulated time, the Commission may exercise the powers of Civil Court conferred upon it under clause(8) of Article 338A of the Constitution of India and issue summons for your appearance in person or by a representative before the Commission.

(डॉ.पी.कल्याण रेड्डी Dr. P. Kalyan Reddy)
निदेशक Director

Copy to
Shri Rajeswara Rao,
Jaggaram Village,
Bhadradri Kothagudem,
Telangana - 507306

కలెక్టర్ ఎస్టీ కమిషన్ నోటీస్

పూర్తయిందంటారు.,డబ్బు మాత్రం వారి అక్కౌంట్లకు పడదు. అశ్వారావుపేట మండలం ఆసుపాక, తిరుమలకుంట గ్రామాల బాధితుల గోడుని ప్రభాతవార్త నాలుగేళ్ళకుపైగా ఎప్పటికప్పుడు ప్రజలముందుంచుతున్న వయనం ప్రభాతవార్త పాఠకులకు తెలియంది కాదు. ఇప్పుడు దమ్మపేట మండలం వంతు వచ్చింది. జగ్గారం గ్రామానికి చెందిన గిరిజన లబ్ధిదారుల 30ఎకరాలకు పైగా భూమికి అవార్డ్ డిక్లేర్‌చేసి, ఆ భూములు రెవెన్యూనుంచి తొలగించి పారేసి ఇప్పటిదాకా పైసా ఇవ్వకపోవడంతో వీరంతా జాతీయ ఎస్‌టి కమీషన్ కి ఫిర్యాదు చేశారు. తమను నిలువునా మోసం చేశారని, పరిహారమూ లేదు,



రైతుబంధూ లేకుండా మా కుటుంబాల ఉసురుపోసుకున్నారంటూ తమ ఆక్రోశాన్ని కమీషన్ ముందు వెళ్ళబుచ్చారు. దీంతో ఢిల్లీ స్పందించింది. తదనుగుణ ఆదేశాలిచ్చింది.

**కలెక్టర్‌కి కమీషన్ నోటీస్**

జాతీయ ఎస్‌టి కమీషన్ ఫైల్‌నెంబర్:ఎన్‌సిఎస్‌టి/డిఇవి.5038/టిఎస్/53/2025.ఆర్‌యు3/ తేది:30.05.2025 ద్వారా భద్రాద్రికొత్తగూడెం కలెక్టర్‌కి నోటీస్ జారీ అయింది. దమ్మపేట మండలం జగ్గారం గ్రామంలోని గిరిజన రైతులనుంచి సీతారామాలిఫ్ట్ కాలువల అవసరాలకోసం 2019లో భూసేకరణ చేసి.,ఇంతదాకా వారికి డబ్బు ఎందకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అందులో కమీషన్ ఆదేశించింది.

ఈ నోటీస్ అందిన 30రోజుల్లోగా సమగ్ర వివరాలతో కూడిన ఫైళ్ళను తమముందుంచాలని చెప్పారు. దీంతో పాలనాయంత్రాంగం ఉరుకులు పరుగులు పెడుతున్నది. ఏం సమాధానం చెప్పాలో తెలియక తలలు పట్టుకుంటున్నది.

ఇదంతా ఇరిగేషన్ వారి పాపం. తిరుమలకుంట గ్రామంలో తెల్లం లక్ష్మడు అనే గిరిజనుడి కుటుంబాన్ని కూడా ఈ నీటిపారుదల శాఖ చిన్నాభిన్నం చేసింది. 1.20 ఎకరాలకు అవార్డ్ ఇచ్చి, రెవెన్యూనుంచి ఆ విస్తీర్ణాన్ని తీసేసి పేద జీవితాలతో ఆటలాడుతున్నది. ఇలాంటి విషాధ గాధలు దమ్మపేట అశ్వారావుపేట మండలాల్లో ఎన్నో ఎన్నెన్నో.

**పిల్లకాలువలకు భూమిలిచ్చేది లేదు : జగ్గారం గిరిజనులు**

ఇదిలా ఉంటే 2019లో సేకరించిన వాటికే పైసా ఇవ్వలేదుగానీ, మళ్ళీ తగుదునమ్మా అని ఇదే జగ్గారం గ్రామంలో ఆమధ్యన సీతారామాలిఫ్ట్ పిల్లకాలువలంటూ ప్రభుత్వాధికారులు చంకలో ఫైళ్ళేసుకుని బయలుదేరితో వీళ్ళకి రైతులనుంచి పరాభవం ఎదురైంది.

తీవ్ర ప్రతిఘటనని చవి చూడాల్సివచ్చింది. ఈప్రాంతంలో అంతా పామాయిల్ సాగు ఉండగా, మాకీ కాలువలు ఎందుకని, కేవలం ఈ నిర్మాణం ఎవడో కాంట్రాక్టర్‌ని బాగుచేయడానికేనని, పనిలోపనిగా కమీషన్లు దండుకోవడానిక్కాదా "కాలవల్లేవ్ గోంగూరా లేదు" అంటూ దుమ్మెత్తిపోశారు. అయినా పెసా కమిటీ అప్రూవల్ లేకుండా ఈ ప్రక్రియ ఎలా చెల్లుతుందని నిలదీశారు.

ఒక్క సెంటు భూమయినా పిల్లకాలువలకు ఇచ్చేది లేదని గ్రామమంతా మూకుమ్మడిగా తీర్మానం చేయడంతో అధికారులు విషన్నవదనాలతో వెనుతిరిగారు. అయినా ఇదివరకు డబ్బులే ఇవ్వలేదే మళ్ళీ భూసేకరణ అంటూ అదే గ్రామానికి రావడం అంటే మొహం ఎలా చెల్లిందో ఏమో.

## మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**భూ నిర్వాసితులతో చర్చలు జరపాలి**

**మున్నేరు రిటైనింగ్ వాల్ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు ఇవ్వనున్న ప్రభుత్వ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**ఖమ్మం, జూన్ 24, ప్రభాత వార్త :**

మున్నేరు నది కిరువైపులా చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు పోలేపల్లి వద్ద కేటాయించనున్న ప్రభుత్వ స్థలాన్ని మంగళ వారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి వద్ద క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిటైనింగ్ వాల్, డ్రెయిన్, రోడ్డు నిర్మాణాలు, పరిహార భూమి అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎర్త్ వర్క్ 41 శాతానికి పైగా, సిమెంట్ కాంక్రీట్ పనులు 32 శాతం మేర పూర్తయినట్లు, నగరం నుండి వివిధ డ్రెయిన్ల నుండి వచ్చే వరద నీరు నిర్వహణ గురించి, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం





చేయడానికి చర్యల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, దీని కోసం 138 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వ భూమి, అభ్యంతరం లేని చోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్ని విధాల అభివృద్ధి చేసి, భూ నిర్వాసితులకు పరిహారంగా అందించేలా ఒప్పించాలని కలెక్టర్ అన్నారు. పరిహారంగా ఇవ్వనున్న భూమిని చదును చేసి, ప్లాట్లుగా విభజించి, రోడ్లు, ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాల కల్పన చేసి, భూ విలువ గురించి భూ నిర్వాసితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటి వరకు 70 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి పట్టాదారులు ఒప్పుకున్నట్లు, మిగతా వారితో చర్చలు జరిపి ఒప్పించాలని కలెక్టర్ తెలిపారు. మున్నేరు వరదలతో నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మున్నేరు వరదలకు పై నుండి వచ్చే ఆకేరు తదితర నీటి మట్టాలను, ప్రవాహ ఉధృతులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో జలాశయాలు, నదుల నీటి మట్టాలపై ప్రతిరోజు నివేదిక ఇవ్వాలని, ప్రమాద స్థాయినీ ముందస్తుగానే సమాచారం ఇచ్చినచో, ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపు ప్రక్రియతో నష్టం జరగకుండా చర్యలు చేపట్టవచ్చని కలెక్టర్ అన్నారు. ఇర్రిగేషన్ అధికారులు ఈ దిశగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్
భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా

-గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

-సమస్యలపై మంత్రులను కలిసిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్

కామేపల్లి, జూన్ 24 ప్రభాత వార్త:

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మినిస్టర్ క్వార్టర్స్ లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని సన్మానించారు. రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించగా వారం రోజుల్లో గిరిజన అధికారులను సమావేశ పరిచి సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. గిరిజన సంక్షేమ గురుకులం లో గత 24 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగం చేస్తున్న 450 మంది నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ ఇంప్లిమెంట్ చేయాలని, 12 నెలల జీతాలు అమలు చేయాలని ,450 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, నాన్ టీచింగ్ ఉద్యోగులు ఎవరైనా మరణిస్తే 40,000 వేల తక్షిణ ఆర్థిక సాయం అందించాలని, నాన్ టీచింగ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ 20 లక్షలు అందించా లాని, నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులేషన్ చేయాలని వినతి పత్రాన్ని





సమర్పించారు. అనంతరం కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక వెంకటస్వామిని ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సన్మానించ డం జరిగింది. మంత్రులను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు తేజావత్ రాందాస్ నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధరావత్ కిషన్ నాయక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జర్పుల రాజ్ కుమార్ నాయక్, ఖమ్మం మహిళా జిల్లా అధ్యక్షురాలు ధారావత్ జ్యోతిబాయ్ , ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి తేజావత్ స్వాతి భాయ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ శేఖర్ నాయక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జరుపుల రాజ్ కుమార్ నాయక్, జరుకుల దసరు నాయక్, జరుపుల యేసు కుమార్, భూక్య గోపి నాయక్, బానోత్ దేవేందర్ నాయక్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర మాన్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.



# కామేపల్లిలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

-ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా

-సమస్యలను పరిష్కరించి సర్కారు చిత్తశుద్ధిని చాటుకోవాలి

-అభివృద్ధి సంక్షేమం బి ఆర్ ఎస్ పార్టీ తోనే సాధ్యం

-ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

కామేపల్లి, జూన్ 24 ప్రభాతవా ర్త:

ప్రజా సమస్యలను సత్వర మే పరిష్కరించి కాంగ్రెస్ ప్రభు త్వం చిత్తశుద్ధిని చాటుకోవాల ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ పిలు పు మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండ ల కేంద్రమైన కామేపల్లి లోని పార్టీ కార్యాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు మంగళవారం భారీ ర్యాలీ ని ర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన మెమోరండమును ఎంపీడీవో జి. రవీందర్ కు అందజేశారు. ర్యాలీ, ధర్నాలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ పాల్గొని ప్రసంగించారు. అభివృద్ధి, సంక్షేమం బిఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యమన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో వైఫ ల్యం చెందిందని విమర్శించారు. కామేపల్లి మండలంలో నెలకొన్న త్రాగు, సాగు, డ్రైనేజీ, మురికి కాలువలు శుభ్ర పరచుట, వీధిలైట్లు, రహదారుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, వికలాంగులకు 4000 పింఛన్ అందించాలని, మహిళలకు 2500 రూపాయ లు అందించాలని కోరారు. లేని యెడల పార్టీ



ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాస్ రావు, సామ మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాత్రాల రాంబాబు, జిల్లా నాయకులు వడియాల కృష్ణారెడ్డి, పుచ్చకాయల బాబు, మూడు కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, మండల నాయకులు అజ్మీర రాజు నాయక్, బన్సీ , మూడు శ్రీనివా స్, తాటిపల్లి నరసింహారావు, బత్తుల పుల్లయ్య, కన్నమాల రాంబాబు, జల్లి రాములు, ముత్తిబోయిన రామ్మూర్తి, మేదర శ్రీనివాస్, మంచాల వెంకన్న, కురం సుధాకర్, అజ్మీరా రవి, ఆదూరి ప్రసాద్, ముప్పల రాము, బియ్యని వినయ్, చిప్పలపల్లి పుల్లయ్య, అజ్మీర రమేష్, దుదుకూరి రాంబాబు, ముత్యం రామకృ ష్ణ, పాలెం మధు, మంద రాజు, షేక్ పైజుద్దీన్, అజ్మీర శంకర్, దేవాన్ల, కృష్ణయ్య, అంగడాల, అనంతరాములు, కంపసాటి సురేష్, లింగంపల్లి వినయ్, ఈరబోయిన



బసవయ్య, దేవేండ్ల కృష్ణయ్య, మంద రాజు, సుంకరి వెంక టేష్, నీలం వెంకన్న తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా హరిప్రియ సమక్షంలో పలువురు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. తొలుత హరిప్రియ నాయక్ బర్లగూడెం లో మృతి చెందిన ఉపాధ్యా యుడు భానోత్ సక్రామ్ నాయక్ కుటుంబాన్ని, కామేపల్లి లో అనారోగ్యంతో బాధపడుతున్న పూజారి తాళ్లూరి జనార్ధన్ ను పరామర్శించారు. ఆరోగ్య పరి స్థితిని అడిగి తెలుసుకున్నా రు.

## రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో 9వేల కోట్ల నిధులు విడుదల చేసిన ర్రాష్టం ప్రభుత్వం

**-సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం 9 రోజుల్లో 9వేల కోట్లు విడుదల చేయడం హర్షణీయమని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో రైతు వేదిక నందు సంబురాలు నిర్వహించారు. ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు ),మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మాజీ జడ్పీటీసీ అన్నెం సత్యాలు, మట్ట శివాజీ, దర్శి సాంబశివరావు,కుంజా శ్రీను, బైరెడ్డి సీతారామరావు, కెల్లా శేఖర్, కొండపల్లి నరేంద్ర, మోతుకూరి శ్రీకాంత్, బొల్లిశేఖర్, గెడ్డం బాలాజీ ,లంక రాంప్రసాద్, సుబ్బారావు, తదితరనాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

---

## గోదావరి వరద బాధితులకు, స్థలం లేని ఆదివాసీ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**-తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి.పున్నచంద్**

**-ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలెం మమత**



**బూర్గంపహాడ్, జూన్ 25, ప్రభాతవార్త:**

గోదావరి వరద ముంపు బాధితులకు స్థలం లేని ఆదివాసి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని తెలంగాణ రైతుకూరి సంఘం జిల్లా కార్యదర్శి పున్నంచంద్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలెం మమత డిమాండ్ చేశారు.గోదారి వరద బాధితులకు, ఆదివాసి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బూర్గం పహాడ్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు కూలీ సంఘం ప్రగశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి తహసీల్దార్ శిరీష కి వినతి పత్రం అందించారు. స్పందించిన తహసిల్దార్ సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు పున్నచంద్, మమత మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గోదావరి వరద ముప్పు సమస్య వల్ల గ్రామాలు, కాలనీలు నీట మునిగి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ నష్టం మండలంలో అధికంగా ఉంటుందని తెలిపారు. 2002 నుండి గోదావరి వరద బాధితులు, ఇంటి స్థలం లేని ఆదివాసీలు మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 500 రోజులు నిరసన కొనసాగించారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరద ముంపు ప్రభావిత ప్రాంతాల పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్యాకేజీ, మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు సేకరించి డబల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలిందని అన్నారు. ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న 437/1 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేశారని, వాటిని ఫారెస్ట్ అధికారులు కూల్చి వేయగా బాధితులు హైకోర్టుకు వెళ్లడంతో హైకోర్టు వీరందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు ఈ మూడు సంవత్సరాలుగా అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య ఇంకా పరిష్కరించబడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తమ బాధలు తీరుతాయని ఆశగా ఎదురుచూసిన ముంపు బాధితులకు, ఇంటి స్థలాలు లేని ఆదివాసీ పేదలకు నిరాశే మిగిలిందని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ వర్షాకాలం గోదావరి వరద ముంపు ప్రమాదం పొంచి ఉందని, ఇప్పటికైనా తక్షణమే ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న 437/1 సర్వే నెంబరు రెవెన్యూ భూమిని బయటికి తీసి ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా అధ్యక్షురాలు కుంజ సోమక్క, జిల్లా నాయకులు సోంది గోపమ్మ, గంజి కోటమ్మ, శాంతికుమారి, బి వెంకటనరసమ్మ, తెలంగాణ రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు కుంజ వెంకటేశ్వర్లు, కారం నరసింహారావు, నాగయ్య, ఊకే సుశీల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

---

## రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యం

**- రైతు సదస్సుల్లో... రైతుల సంబరాలు, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి**

**పాలాభిషేకం, మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు..**

**కారేపల్లి,జూన్ 24 ప్రభాతవార్త:** రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు.కారేపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికల్లో రైతు భరోసా సంబరాలు మిన్నంటాయి.మంగళవారం మండల పరిధిలోని అప్పాయిగూడెం రొట్టెమాకురేవు మాణిక్యారం రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని రైతుల సమక్షంలో మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు వీక్షించారు. ఆ ప్పాయగూడెం రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ లుమాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికిరాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి,తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసిందని,ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి,సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ ఆఫీసర్ బట్టు అశోక్ కుమార్,సెక్రటరీ కృష్ణవేణి,ఏఈఓ ఎస్కే.మున్ని, మండల కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

## మహిళలు వస్తువుల ఉత్పత్తులు చేయండి

**- ఆర్థికంగా బలోపేతం కండి**

**- సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు ఏపిఎం సూచన**



**కారేపల్లి జూన్ 24 ప్రభాతవార్త :**

డ్వాక్రా గ్రూప్ సభ్యులు తమ ఇళ్ల వద్ద వస్తువులు ఉత్పత్తి చేస్తే వాటిని ఖమ్మం మహిళా మార్ట్ లో విక్రయించేలా ఏర్పాట్లు చేస్తామని డ్వాక్రా గ్రూప్ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ఐకెపి కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ . సింగరేణి మండలంలో మీరు పండించిన పంటలు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అనగా సిరి ధాన్యాలు అనగా జొన్నలు సజ్జలు ఉలువలు మక్కజన్న పిండి కందులు పెసలు బొబ్బర్లు అన్నారు.మంచి రకం మీ దగ్గర ఉన్నట్లయితే వీటి ద్వారా తయారుచేసిన ప్రాసెస్ పిండి రవ్వ వినియోగించి పదార్థాల ఉత్పత్తి చేయాలన్నారు. వాటిని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి ద్వారా మహిళలు పండించిన పంటలు లేదా మంచి రకమైన వెజ్ నాన్ వెజ్ పచ్చళ్ళు పాల ఉత్పత్తులు ద్వారా తయారుచేసిన స్వీట్స్ పిండి వంటలు మొదలగు ఉత్పత్తులను విక్రయించే బాధ్యత మాది అన్నారు. ఖమ్మంలో మన సంస్థ నడపబడుచున్న ఖమ్మం మహిళా మార్ట్ లో ఈ ఉత్పత్తులన్నీ చేరవేస్తే మీ తరపున వారే స్వయంగా పబ్లిసిటీ చేసి మీ ఉత్పత్తులను అమ్మి మీకు రావలసిన డబ్బులను మహిళా సమాఖ్య ద్వారా చెల్లిస్తారని తెలిపారు. అదేవిధంగా అటవీ యేతర ఉత్పత్తులైనటువంటి తేనే,కుంకుడు కాయలు, చింత పండు, వేప నూనె, నేలవేము శతావరి బంక, కొండ చీపుర్లు ఇస్తారా ఆకులు ఇతర అటవీ ఏతర ఉత్పత్తులను మీ దగ్గర నుంచి సేకరించి మహిళా మార్ట్ ద్వారా ప్రజలకు అమ్మి మీకు పైకం ఇవ్వబడుతుందన్నారు.. అదేవిధంగా వ్యవసాయేతర ఉత్పత్తులు కూడా సరుపు సబ్బులు అగరవత్తులు కొవ్వొత్తులు ఇతర అల్లికలు బంజారా ఉత్పత్తులు మీరు డైరెక్ట్ గా అమ్ముకుంటున్న ఏ వస్తువులైనా సరే మాకు తెలియపరచినట్లయితే వాటిని కూడా మేము అమ్మకం చేసి మీ దగ్గర కొనుగోలు చేసిన డబ్బులను తిరిగి ఇవ్వటం జరుగుతుందన్నారు. సింగరేణి మండలం లోని ఇందిరా క్రాంతి పదం స్వయం సహాయక సంఘాలు సభ్యులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

---

## భరోసా పైకం బకాయిల కింద జమ

**- పెట్టుబడుల కాలంలో పాతబాకాయిలకు జమ వద్దు**

**- సీపీఐ(ఎం)బ్యాంకు మేనేజర్‌కు సీపీఐ(ఎం) వినతి**



**కారేపల్లి జూన్ 24 ప్రభాతవార్త:**

రైతు పెట్టుబడికి రాష్ట్రం ప్రభుత్వం ఎకరాకు రూ.6వేలు రైతు ఖాతలో జమ చేస్తే వాటిని బ్యాంకర్లు బకాయిల క్రింద జమ చేసుకుంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుభరోసా పైకాన్ని రైతులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కారేపల్లి ఎస్‌బీఐ మేనేజర్ కళ్యాణికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసా విడుదల చేయటంతో రైతులు పెట్టుబడికి అసరాగా ఉంటుందని బ్యాంకులకు వెళ్లగా బ్యాంకర్లు రుణాలు రెన్యూవల్‌చేసుకోలేదని డబ్బులు ఇవ్వకుండా వెనుకకు పంపుతున్నారన్నారు. రైతు భరోసాతో పాటు పెన్షన్ పైకం, ఉపాధీ కూలీ పైకం, పంట నష్టపరిహార పైకాలు రైతులకు ఇవ్వకుండా బ్యాంకర్లు ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. రైతులు గతంలో మ్యాన్యూవల్ పహాణీపై రుణాలు తీసుకున్నారని ప్రస్తుతం అవి చెల్లక తప్పని సరిగా భూమి పాస్ పుస్తకాలుంటేనే రెన్యూవల్ చేస్తుండటంతో పేదల రుణాలు రెన్యూవల్‌కు నోచుకోవటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికి రుణమాఫీ చేస్తామని తెల్పటంతో రైతులు రుణాలు రెన్యూవల్ చేయలేదని మాఫీ సగంలోనే ఆపి వేయటంతో రుణాలు గడువుతీరిన బకాయిలుగా మారాయన్నారు. రుణమాఫీ కాక రుణాలు రెన్యూవల్ కాక వచ్చిన రైతు భరోసా పైకం చేతికి అందక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా, పెన్షన్ పైకాలను హోల్డ్ నుండి తీసివేసి లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు తలారి దేవప్రకాష్, వజ్జా రామారావు, ముండ్ల ఏకాంబరం, కల్తి భద్రయ్య, పాపినేని నాగేశ్వరరావు, సైదులు, సీతారాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

---

## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైతు భరోసా సంబురాలలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్, ఎంపీడీవో రవీందర్**



**కామేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:**

రైతులను ఆదుకునేది, రైతాంగ విలువలను కాపాడేది రైతు కష్ట సుఖాలలో పాలు పంచుకుని నిత్యం రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభున్వత్వ మాత్రమే నిలుస్తుందని మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.మంగళవారం కామేపల్లి మండలం కొండాయి గూడెం రైతు వేదికలో రైతు భరోసా సంబురాలు ఘనంగా జరిగాయి.ఈ సంబురాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గానీ రాష్ట్రంలో గాని అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, పంటల బీమా పథకంను కీర్తిశేషులు దివంగత నేత డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభించ డం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్నో అక్రమా లు,అవినీతి జరిగి ధనిక రాష్ట్రమును అప్పులపాలు చేయడం వలన,రాష్ట్రం ఎంత లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా రైతు భరోసా పథకమును ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగ్విజయంగా కేవలం 9 రోజులలో పారదర్శకంగా నేరుగా రైతుల ఖాతాలలో నగదు జమ చేసిందని, ఇలాంటి ప్రజా ప్రభుత్వం ఎప్పుడు లేదని అధికారులు సైతం మాట్లాడుకుంటున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు 9 వేల కోట్ల రూపాయలు మంజూర య్యాయని,దానిలో భాగంగా కామేపల్లి మండలం కు 11986 మంది రైతులకు 18 కోట్ల 15 లక్షల ఎనిమిది వేల మూడువందల తొంబై ఒక్కటి రూపాయలు రైతు భరోసా నిధులు మంజూరయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్ రెడ్డి,పాటి వెంకటయ్య,బానోతు నరసిం హ నాయక్,మేకపోతుల మహేష్,శీలం పుల్లయ్య, బాదావత్ నాగరాజు,బావ్ సింగ్,దొడ్డ వేణు,ధరావత్ అనురాధ,శ్రీనివాసరావు,శబరి భద్రయ్య,మద్దినేని రమేష్ బాబు, వెంకన్న,బండి లక్ష్మీనర్సు ,బొమ్మగాని పిచ్చయ్య,ఏఈఓ భాస్కర్ దీపక్, హెచ్ ఓ వేణు, రైతులు పాల్గొన్నారు.